# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం, ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com


TO-DAY TELANGANA News Channel
# టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం


పంచాంగం - 21 ఆగస్టు 2025 - గురువారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - వర్ష ఋతువు
శ్రావణ మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:04
సూర్యాస్తమయం - సా. 6:34
తిథి - త్రయోదశి మ. 12:47 వరకు
తరువాత చతుర్దశి
సంస్కృత వారం - బృహస్పతి వాసరః
నక్షత్రం - పుష్యమి రా. 12:08౦ వరకు
తరువాత ఆశ్లేష
యోగం - వ్యతిపాత సా. 4:11 వరకు
కరణం - వనిజ మ. 12:47 వరకు, వనిజ మ. 12:47 వరకు
వర్జ్యం - ఉ. 8:21 నుండి ఉ. 9:56 వరకు
దుర్ముహూర్తం - ఉ. 10:14 నుండి ఉ. 11:04 వరకు, మ. 3:14 నుండి సా. 4:04 వరకు
రాహుకాలం - మ. 1:53 నుండి మ. 3:26 వరకు
యమగండం - ఉ. 6:04 నుండి ఉ. 7:37 వరకు
గుళికాకాలం - ఉ. 9:11 నుండి ఉ. 10:45 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:28 నుండి తె. 5:16 వరకు
అమృత ఘడియలు - సా. 5:49 నుండి రా. 7:23 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:54 నుండి మ. 12:44 వరకు


సంపుటి: 2 సంచిక: 338 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ గురువారం, ఆగస్టు 21 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,




## ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

**50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా**

**ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల**

హైదరాబాద్,టుడే తెలంగాణ : రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన మిగతా2లో...

### హైదరాబాద్ అభివృద్ధికి

## ఎందరో కృషి

**హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు**

**అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల**

**మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం**

**మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం**

**ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్**



హైదరాబాద్,టుడే తెలంగాణ : గూగుల్ లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్దపదవుల్లో ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఎపి సిఎం చంద్రబాబు నాయుడు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని అన్నారు. గచ్చిబౌలిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు నిర్మించారని, రాజీవ్ గాంధీ వల్లే ఇండియాలో ఐటి రంగం అభివృద్ధి చెందిందని తెలియజేశారు. మిగతా2లో...

### సాదాబైనామాలపై

## స్టే ఎత్తివేత

**త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం**

**మంత్రి పొంగులేటి వెల్లడి**



2లో

## ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్

**- లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి**



న్యూఢిల్లీ,టుడే తెలంగాణ : ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలు పెచ్చు మీరిన వేళ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు – 2025'ను కేంద్ర ఐటీ–, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం.. ఈ – స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం, ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. అలాగే యువత, కుటుంబాలను ఆర్థిక, మానసిక, సామాజిక ముప్పుల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకు వస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఫాంటసీ స్పోర్ట్స్, రమ్మీ, పోకర్ వంటి గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. ఈ – స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీ లు, పరిశోధన కేంద్రాల ఏర్పాటు–కు మార్గం సుగమం అవుతుంది. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు మిగతా2లో...



## రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి

హైదరాబాద్,టుడే తెలంగాణ : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పాలనలో

## రైతులు రోడ్డెక్కారు

**ఎరువుల కోసం మళ్లీ క్యూల కట్టారు**

**కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు**

**ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి**

**కెసిఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే**

**మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



హైదరాబాద్,టుడే తెలంగాణ : పోలీసు లను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్ లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు మిగతా2లో...



## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..

**గట్టిగా చెంపదెబ్బ కొట్టి.. జుట్టు పీకేశాడు**

న్యూఢిల్లీ,టుడే తెలంగాణ: ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై ఇవాళ దాడి జరిగింది. సీఎం నివాసంలో జన్ సున్వాయి కార్యక్రమం సమయంలో ఆ అటాక్ జరిగింది. మిగతా2లో...

### దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న

## సిఎం రేవంత్

### రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,టుడే తెలంగాణ : ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అనతి కాలంలోనే దేశ రాజకీయాల్లోకి దూసుకెళుతున్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ సైతం ఒక దశలో శభాష్ అంటూ సిఎం రేవంత్‌ను ప్రశంసించారు. మొన్నటి వరకూ బిసి రిజర్వేషన్ల బిల్లు, తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి పదవికి 'ఇండి' కూటమి అభ్యర్థి

మిగతా2లో...

### హైదరాబాద్‌లో మరో

## భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

**ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో బురిడీ**

**సుమారు 850 కోట్లు వసూలు చేసినట్లు గుర్తింపు**





హైదరాబాద్,టుడే తెలంగాణ : హైదరా బాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం వెలుగు చూసింది. మాదాపూర్‌లో ఆధారంగా పనిచేసిన ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో పెట్టుబడిదారులను మోసగించిన ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం, 3200 మందికి పైగా బాధితుల నుండి సుమారు 850 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు– అధికారులు గుర్తించారు. పెట్టుబడులు అన్నీ సురక్షితంగా ఉంటాయని, స్టాక్ మార్కెట్‌లో పెట్టితే అధిక లాభాలు వస్తాయని మాయ మాటలు చెప్పి డిపాజిటర్లను ఆకర్షించారు. పెట్టుబడిదారుల నుండి మిగతా2లో...

## సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

- సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు
- విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన

వివరాలు 2లో





## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

**- ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు**

వివరాలు 2లో

TO-DAY TELANGANA

# సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

## సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు

## విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన



**న్యూఢిల్లీ,ఆగస్టు 20:** జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు. మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిస్తామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

# ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్

(మొదటి పేజీ తరువాయి)

తెలుపుతోంది. తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుంది. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధం – బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ– ఏర్పాటు–కు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్షలు, రూ.కోట్లాది జరిమాన విధిస్తారు.

# ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..

(మొదటి పేజీ తరువాయి)

తన సమస్యను చెప్పుకునేందుకు వచ్చిన ఓ వ్యక్తి సీఎం రేఖా గుప్తాపై అకస్మాత్తుగా దాడి చేశాడు. ఆ వ్యక్తి 30 ఏళ్ల ఉంటాడని బీజేపీ నేతలు చెబుతున్నారు. సీఎంపై దాడి చేసిన వ్యక్తిని.. అక్కడ ఉన్న సీఎం సిబ్బంది తక్షణమే అదుపులోకి తీసుకున్నారు. పబ్లిక్ మీటింగ్‌లో సమస్య చెప్పుకునేందుకు వచ్చిన వ్యక్తి ఎందుకు దాడికి పాల్పడ్డారన్న కోణంలో విచారణ నిర్వహిస్తున్నారు. గట్టిగా రెండు సార్లు ఆమె చెంపపై కొట్టినట్లు తెలుస్తోంది. జుట్టు పట్టుకుని మరీ బాదినట్లు చెబుతున్నారు. జుట్టు పట్టి పీకడంతో.. తలకు గాయాలైనట్లు తెలుస్తోంది.

# సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

## త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం

## మంత్రి పొంగులేటి వెల్లడి

**హైదరాబాద్,ఆగస్టు 20:** సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది..



సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు స్టే ఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది. ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందుపర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పుడు సాదాబైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

# దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న సిఎం రేవంత్: రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

కావడం గమనార్హం. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న సంకల్పాన్ని చూసి రాహుల్ ముగ్దుడయ్యారు. రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్రానికి పంపించడమే కాకుండా ఆ తర్వాత మంత్రివర్గం ముసాయిదా ఆర్డినెన్స్‌ను గవర్నర్ ద్వారా కేంద్ర హెూం మంత్రిత్వ శాఖకు పంపించడం జరిగింది. అంతేకాకుండా బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం, దీనికి ప్రత్యేక రైలు ద్వారా కార్యకర్తలను తీసుకుని రావడం పట్ల కూడా అధిష్టానం సంతోషంగా ఉందని తెలిసింది. ఇదిలాఉండగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక విషయంలోనూ రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిసింది. ఇటీవల ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్ళినప్పుడు న్యాయకోవిధుడైన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పోటీకి పెడితే బాగుంటుందని అధిష్టానం దృష్టికి తెచ్చినట్లు సమాచారం. పొరుగు రాష్ట్రమైన తమిళనాడు నుంచి రాధాకృష్ణన్ ఎన్డీయే అభ్యర్థిగా ఉంటే తెలంగాణ నుంచి 'ఇండి' అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పోటీకి పెట్టాలని సూచించారట. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన అభ్యర్థి పట్ల పార్టీ అధిష్టానం సానుకూలంగా స్పందించింది. దీంతో ముఖ్యమంత్రి సోమవారం జస్టిస్ సుదర్శన్ రెడ్డి నివాసానికి వెళ్ళి చర్చలు జరిపారు. ఈ మేరకు మంగళవారం జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఢిల్లీకి వెళ్ళడం జరిగింది. ఈ నెల 21న (గురువారం) జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. **ఆంధ్రకూ ఆదర్శం..** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన మరి కొన్ని పథకాలూ ఇతర రాష్ట్రాలకూ ఆదర్శనంగా నిలుస్తున్నాయి. ఉదాహరణకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో, స్వాతంత్ర్య దినోత్సవం రోజు నుంచి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమూ ఈ పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. రైతు భరోసా వంటి పథకాలనూ ఇతర రాష్ట్రాలూ పరిశీలిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపుతున్న చొరవ పట్ల కాంగ్రెస్ అధిష్టానం సంతోషంగా ఉందని తెలిసింది.

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

(మొదటి పేజీ తరువాయి)

మన ఐటి నిపుణులు పనిచేయడం ఆపేస్తే అమెరికా స్తంభించిపోతుందని, హైదరాబాద్ ను విశ్వనగరంగా నిర్మించుకోవాలని అన్నారు. హైటెక్ సిటి కట్టినప్పుడు అవహేళన చేశారని, హైదరాబాద్ దాహార్తి కోసం కృష్ణానదీ నుంచి నీటిని తరలించారని గత ప్రభుత్వాన్ని విమర్శించారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటిపడుతోందని కొనియాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చామని, రాబోయే పదేళ్లలో బిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారని మూసీ నది మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ 2047 తో అభివృద్ధి చేసుకుందామని, మూసీ పరివాహక ప్రాంతంలో నైట్ ఎకానమీ రావాలని ప్రభుత్వం కోరుకుంటుందని అన్నారు. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలని అధికారులకు సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు అని అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తోందని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలని, మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటి నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదని మండిపడ్డారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని, హైదరాబాద్ పాతబస్తీ.. ఓల్డ్ సిటి కాదని.. ఒరిజనల్ సిటి అని ప్రశంసించారు. మూసీ ప్రక్షాళనతో ఓల్డ్ సిటికి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని హామి ఇచ్చారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపించబోతున్నామని, అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించబోతున్నామని చెప్పారు. ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా కార్యాలయాలు నిర్మిస్తున్నామని, నగర అభివృద్ధిని అడ్డుకునే వారు మనకు శత్రువేనని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు.

# ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు–ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరకక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

# హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

(మొదటి పేజీ తరువాయి)

సేకరించిన డబ్బును నిజమైన పెట్టుబడులుగా మార్చకుండా, నకిలీ అకౌంట్లలోకి మళ్లించారు. స్టాక్ మార్కెట్‌లో బలమైన కంపెనీల ద్వారా లాభాలు వస్తాయని ప్రచారం చేసినప్పటికీ, వాస్తవానికి మొత్తం మోసపూరిత కార్యకలాపమేనని అధికారులు ధృవీకరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఏవి సొల్యూషన్స్ డైరెక్టర్ గడ్డం వేణుగోపాల్ను పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే ఐఐటి క్యాపిటల్ –టెక్నాలజీస్ ఎం.డి శ్రియస్ పాల్ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఏవి సొల్యూషన్స్‌కి అనుబంధంగా దాదాపు 10 షెల్ కంపెనీలు ఏర్పాటు– చేసినట్లు– దర్యాప్తులో తేలింది. ఈ కంపెనీల ద్వారా దేశంలో సేకరించిన నిధులను విదేశాలకు తరలించినట్లు– అధికారులు గుర్తించారు.

# ఎసిబికి పట్టుబడ్డ అటవీశాఖ ఉద్యోగి

**సూర్యాపేట,ఆగష్టు20:** కోదాడలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అటవీశాఖ ఉద్యోగి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. బుధవారం జరిగిన ఈ దాడులకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. కోదాడలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్న వెంకన్న చెట్ల వ్యాపారి నుంచి రూ. 20 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో ఏసీబీని ఆశ్రయించాడు బాధితుడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రూ. 20 వేలు లంచం తీసుకుంటు–ండగా వెంకన్నను రెడ్ హ్యాండెడ్ గా పట్టు–కున్నారు.


## గర్భిణీ మహిళా మృతి కేసులో 7 గురు

# నిందితులను అరెస్ట్ చేసిన తుంగతుర్తి పోలీసులు

**టుడే తెలంగాణ సూర్యాపేట సబ్ డివిజన్**
గర్భిణీ స్త్రీ మృతికి సంబంధించి తుంగతుర్తి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు. – మొత్తం ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకోవడం.– లింగ నిర్ధారణ పరీక్ష చేయించి అబార్షన్ చేయించిన భర్తను, అబార్షన్ చేసిన ఇద్దరు ఆర్ఎంపీలను, స్కానింగ్ పరీక్ష నిర్వహించిన వారిని మరియు సహకరించిన వారిని అరెస్టు చేయడం జరిగింది.కేసు వివరాలను సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పీ కార్యాలయం నందు మీడియా సమావేశంలో వెల్లడించిన డి.ఎస్.పి ప్రసన్నకుమార్. ముందస్తు లింగ నిర్ధారణ పరీక్ష నేరము, అర్హత లేకున్నా వైద్యం చేయడము నేరము. వైద్య చట్టాల ప్రకారం మరియు ముందస్తు లింగ నిర్ధారణ నిరోధక చట్టం ప్రకారము కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ హెచ్చరించారు. కడుపులో ఉన్నది ఆడబిడ్డ మగ బిడ్డ అని లింగ నిర్ధారణ పరీక్ష చేయించి ఆడబిడ్డ అని తేలడంతో తుంగతుర్తి పట్టణంలో ఓ ప్రైవేట్ క్లినిక్ నందు అబార్షన్ చేయగా మహిళా మృతి చెందినది ఇది చట్టవిరుద్ధము.మద్దిరాల మండలం గోరంట్ల గ్రామానికి చెందిన బయగల శ్రీను తన భార్యకు కడుపునొప్పి రాగా తుంగతుర్తిలో సాయి బాలాజీ హాస్పిటల్ కు తీసుకువచ్చి పరీక్షలు చేయించినాము, బిడ్డ అడ్డం తిరిగింది అని చెప్పు వైద్యం చేయగా తీవ్రంగా అస్వస్థతకు గురి అయినది, వెంటనే ఖమ్మంలో వైద్యం చేయించడానికి తీసుకెళ్లామని అయినప్పటికీ నా భార్య చనిపోయినది అని చికిత్స చేసిన బండి శ్రీనివాసు ఆర్ఎంపీ డాక్టర్ నాభార్య మరణానికి కారకుడని ఫిర్యాదు ఇవ్వగా తుంగతుర్తి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశాము, ఇందులో %=వ్రీ% డాక్టర్ ను విచారించగా మృతురాలి భర్త మూడవసారి కూడా ఆడబిడ్డ ఉన్నదని అబార్షన్ చేయాలని మా హాస్పటల్ కు తీసుకుని వచ్చారు, అబార్షన్ చేసే క్రమంలో విజిత కు అధిక రక్త స్రావం జరిగినది ఖమ్మం తీసుకెళ్లగా చనిపోయినట్లు దర్యాప్తులో తేలినది. భర్త తప్పుడు పిర్యాదు చేశారు. తుంగతుర్తి %జ×% నరసింహారావు అధ్వర్యంలో కేసు దర్యాప్తు చేయడం జరిగినది. నేరం సంఖ్య 108/25 ప్రకారము భారతీయ న్యాయ సంహిత, మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ సెక్షన్ 23, సెక్షన్ 3 మరియు ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నటల్ డయాగ్నస్టిక్స్ టెక్నిక్స్ చట్టం 1994 ప్రకారం దర్యాప్తు చేసి 7 గురు నిందితులను అరెస్ట్ చేశాము.

**నేరం విధానం:** బయగల శ్రీను వయసు 33 సంవత్సరాలు గ్రామం గోరంట్ల మద్దిరాల మండలం ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు, ఇతన భార్య విజిత మూడవసారి గర్భం దాల్చడంతో గర్భంలో ఉన్నది ఆడ మగ అని ఖమ్మం పట్టణంలో స్కానింగ్ చేయించి ఆడపిల్లని తెలవగా అబార్షన్ చేయించాలన్న ఉద్దేశంతో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ బండి శ్రీనివాస్ ను సంప్రదించి అబార్షన్ చేయడానికి పూనుకుంటారు. A1 బండి శ్రీనివాస్ %ూ%7 పానుగంటి సతీష్ తో కలిసి ఐదో నెల గర్భవతి అయిన విజితకు శుక్రవారం రోజున తుంగతుర్తి మండల కేంద్రంలో సాయి బాలాజీ హాస్పిటల్ నందు అబార్షన్ చేయడం జరిగినది. ఈ అబార్షన్ వికటించి తీవ్రతస్రావం జరగడంతో మహిళ మృతి చెందడం జరిగింది. 5వ నెల గర్భవతి అయిన విజితకు తన భర్త ఖమ్మంలో A5 తుమ్మ చర్ల అరుణ అనే నర్సును సంప్రదించి లింగ నిర్ధారణ పరీక్ష చేయించడం జరిగినది. ఈ పరీక్షను ఖమ్మం పట్టణంలో %ూ%6 పోలంపల్లి కల్పన అనే మహిళ నిర్వహిస్తున్న కల్పన క్లినిక్ నందు చేయడం జరిగినది. ఖమ్మం పట్టణానికి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ A3 సంపేట అశోక్ స్కానింగ్ పరికరంతో కడుపులో ఉన్నది ఆడ మగ అని లింగ నిర్ధారణ పరీక్ష చేయడం జరిగినది, సంపేట అశోక్ కు A4 పులి వీరభద్ర రావు లింగ నిర్ధారణ పరీక్ష చేసే స్కానర్ ను సమకుర్చినట్లు గుర్తించడం జరిగినది.గర్భంలో ఉన్నది ఆడ మగ అనే లింగ నిర్ధారణ కోసం ముందస్తు పరీక్షలు చేయడం నేరము, ఇలాంటి చర్యలకు పాల్పడితే వైద్య చట్టాల ప్రకారము మరియు ముందస్తు లింగ నిర్ధారణ పరీక్ష నిరోధ చట్టం ప్రకారము కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. ఇలాంటి వాటికి సహకరించిన, ప్రేరేపించిన ఆలాంటి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా చేస్తామని అన్నారు. గర్భవిచ్ఛితికి సంబంధించిన మందులు అమ్మిన సహకరించిన అలాంటి ఆసుపత్రులను మెడికల్ షాపులను సీజ్ చేయడానికి మెడికల్ కౌన్సిల్ కి రిఫర్ చేస్తామని డిఎస్పి తెలిపారు, అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి నేరాలకు ఎవరైనా పాల్పడితే పోలీసు వారికి సమాచారం ఇంచించాలి అని DSP తెలిపినారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు కేసును లోతుగా విచారణ చేసి ముందస్తు లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన, అబార్షన్ చేసిన, దీనికి సహకరించిన 7గురు నిందితులను గుర్తించి ఈరోజు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుంది.




**నిందితులు :** A1 – బండి శ్రీనివాస్ వయసు 47 వృత్తి ఆర్ఎంపీ డాక్టర్ తుంగతుర్తి పట్టణం. సాయి బాలాజీ క్లినిక్ నిర్వాహకుడు. (అబార్షిన్ చేసిన ఆర్.ఎం.పి)

A2 – బోయగల శ్రీను వయసు 33 సంవత్సరాలు వృత్తి పెయింటర్ గోరంట్ల గ్రామము మద్దిరాల మండలం (మృతురాలి భర్త)A3 – సంపెట అశోక్ వృత్తి లాబ్ టెక్నీషియన్ మరియు స్కానింగ్ చేయడం, ఖమ్మం పట్టణం (స్కానింగ్ నిర్వహించిన వ్యక్తి)A4 – పులి వీరభద్ర రావు వయసు 48 ఖమ్మం పట్టణం వృత్తి వ్యవసాయం (స్కానింగ్ చేసే పరికరం సమకూర్చిన వ్యక్తి)

A5 – తుమ్మ చర్ల అరుణ, వయసు 35 సంవత్సరాలు వృత్తి నర్సు, ఖమ్మం పట్టణము. (స్కానింగ్ చేయడానికి ఏర్పాట్లు చేసిన మహిళ)A6 – పోలంపల్లి కల్పన వయసు 45 సంవత్సరాలు వృత్తి కల్పనా క్లినిక్ నిర్వాహకురాలు, ఖమ్మం పట్టణము (స్కానింగ్ చేయడానికి క్లినిక్ ఆశ్రమించిన మహిళ)

A7 – పానుగంటి సతీష్ వయసు 39 సంవత్సరాలు వృత్తి ఆర్ఎంపీ డాక్టర్ నాగారం మండలం పసునూరు గ్రామము. (అబార్షన్ చేయడానికి A1 కు సహకరించిన వ్యక్తి)

# సీఎం రేవంత్‌కు అందాల పోటీ మీద ఉన్న శ్రద్ధ యూరియా మీద లేదాయె : హరీశ్‌రావు

**సిద్దిపేట :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్‌కు అందాల పోటీ మీద ఉన్న శ్రద్ధ.. యూరియా మీద లేదాయె అని హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లాలోని నంగునూరు మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 51సార్లు డిల్లీ వెళ్ళిన రేవంత్ రెడ్డికి యూరియా ఇచ్చే తెలివి లేదు, ముందుచూపు లేదు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన తెచ్చిండు. ఇప్పటి వరకు ఒక్కసారి కూడా సమీక్ష చేయకుండా, ఇంతటి దుస్థితి తెచ్చిండు రేవంత్ రెడ్డి. కేసీఆర్ రైతులకు అగ్ర తాంబూలం వేస్తే.. రేవంత్ రైతులను అత:పాతాళంలో పడేశారు. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగాడు%ొ% రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. ఊర్లలో కాంగ్రెస్ మంత్రులను, కాంగ్రెస్ నేతలను తిరగనివ్వం.. ఎక్కడికక్కడ అడ్డుకుంటాం.




వెంటనే రైతులకు యూరియా అందించాలి లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.రాష్ట్రంలో యూరియ కొరతతో రైతులు నానా అవస్తలు పడుతున్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుంభకర్ణుడిల నిద్రిస్తుంది. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌ల పెట్టే పరిస్థితి నుండి.. కేసీఆర్ ప్రభుత్వంలో చెప్పులకు చెక్ పెట్టి రైతుల చెంతకు యూరియా అందించాం. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయిన రైతులకు రూ. 1300 కోట్ల బోనస్ డబ్బులు ఇవ్వలేదు. రుణమాఫీ పేరిట రైతులను ఎంతకాలం ఉసూరు పోసుకుంటవ్ రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏంటి అన్ని ఎగ్గొట్టడం తప్ప అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.ఏ ఎన్నికలు పెట్టిన కాంగ్రెస్‌కు ఆ చేతులే గుణపాఠం చెపుతాయి. అందాల పోటీలకు మీటింగ్‌లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు. రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే బాయ్ చోటా బాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడిక్కడ అడ్డుకుంటాం. రేవంత్ నోరు విప్పితే కేసీఆర్‌ను తిట్టుడు తప్ప ఏం లేదు. వెంటనే రైతులకు యూరియా అందించాలి లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# బతుకమ్మ కుంట అభివృద్ధి పనులపై హైడ్రా ఫోకస్



**హైదరాబాద్, ఆగస్టు20:** బతుకమ్మ కుంట అభివృద్ధిపై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగానే అభివృద్ధి పనులను హైడ్రా కమిషనర్ రంగనాథ్.(బుధవారం) పరిశీలించారు. చెరువును కాపాడేందుకు శాశ్వత సెక్యూరిటీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. బతుకమ్మ పండగ వచ్చే లోపు చెరువు సుందరీకరణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువు నిర్మాణం పూర్తయిందని.. చేయాలని సూచించారు రంగనాథ్.చెరువు చుట్టూ అందమైన మొక్కలు, ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని దిశానిర్దేశం చేశారు. పెద్దలు సేదతీరే గుమ్మటాలు, హైజెనిక్ రెస్ట్ రూమ్‌ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెరువు చుట్టూ వాక్ వే, చెట్ల పెంపకం, వాకర్స్ కూర్చునే ఏర్పాట్లు చేయాలని సూచించారు. చెరువు ఇన్ లెట్ – ఔట్ లెట్ వ్యవస్థలు సరిగా పనిచేసేలా చూడాలని మార్గనిర్దేశం చేశారు. వర్షాకాలంలో వరదనీరు కాలనీలను ముంచకుండా నేరుగా చెరువులోకి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువు నిండిన తర్వాత నీరు కిందకు సులభంగా వెళ్లేలా అవాంతరాలు లేకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు. బతుకమ్మ కుంటను వరద నివారణ, భూగర్భ జలాల పెంపు, పర్యావరణ పరిరక్షణలో నమూనాగా తీర్చిదిద్దాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి 1 రోజు జైలు శిక్ష

## ఐదుగురికి (05) జరిమానా - సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం




**టుడే తెలంగాణ సూర్యాపేట :** మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, నరసింహ, IPS ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ ఆరుగురికి (06) పట్టుబడినట్లు ఎస్సై సాయిరాం తెలిపారు. పట్టుబడిన వారిని ఈరోజు 20-08-2025 నాడు కోర్టులో హాజరు పరచగా సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి శ్రీమతి బి.వి.రమణ గారు ఒక్కరికి ఒక్క రోజు జైలు శిక్ష మరియు రూ.2,000/- జరిమానా, అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన మిగతా ఐదు మందికి (05) కలిపి రూ.7,500/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## జిల్లాలో జరిగే సాంస్కృతిక కార్యకమలలో సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందానికి అవకాశం కల్పించాలి

### : సతీష్ మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ డప్పు సతీష్ అమరవరపు



**టుడే తెలంగాణ సూర్యాపేట :** సూర్యాపేట జిల్లాలో జరిగే ప్రభుత్వ సాంస్కృతిక కార్యక్రమాలకి సతీష్ మ్యూజిక్ అకాడమీ డప్పుల బృందం పురుషుల మరియు మహిళలు వారికీ అవకాశం కల్పించాలని సతీష్ మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ డప్పు సతీష్ అమరవరపు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ కి వినతి పత్రం అందజేయడం జరిగినది. మ్యూజిక్ అకాడమీ బృందం వారు గత కొన్ని సంవత్సరాలు నుండి ప్రభుత్వ సాంస్కృతిక కార్యకమలలో ఎక్కువగా పాల్గొనడం జరిగినది. గత 3సంవత్సరాలుగా గోల్కొండ లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొంన్నారూ. దేశ రాజధాని ఢిల్లీ లో జరిగిన ఘనతంత్ర వేడుకలో 2సంవత్సరాలు పాల్గొన్నారనీ సతీష్ మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ డప్పు సతీష్ అమరవరపు అన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ





**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట రూరల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న బృహత్ పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి గారు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండి రమేష్ గార్లతో కలిసి నిర్మాణ పనులకు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గారు భూమిపూజ చేశారు.సూర్యాపేట మండలంలోని యండ్లపల్లి గ్రామంలో వికలాంగురాలు ముత్యాల లలిత గారి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. త్వరగా ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని సూచించారు.

# కోదాడ పట్టణంలో ఫారెస్ట్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు రైడ్



**టుడే తెలంగాణ న్యూస్ కోదాడ టౌన్:** హరి నాయక్ అనే వ్యాపారి చెట్లను నరకడం కోసం పర్మిషన్ నిమిత్తం కోదాడ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంకు వెళ్లిన హరి నాయక్...కోదాడ బీట్ ఆఫీసర్ ఆనంతుల వెంకన్న పర్మిషన్ కోసం రూ.50వేల డబ్బులు డిమాండ్...రూ.20వేల లంచం తీసుకుంటూ దొరికిపోయిన కోదాడ మండల ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెంకన్న...కార్యాలయంలోనే లంచం తీసుకుంటూ దొరికిపోయిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఆనంతుల వెంకన్న...రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న నల్లగొండ రేంజ్ ఏసీబీ డిఎస్పి... కార్యాలయంలో కొనసాగుతున్న సోదాలు...

# మళ్లీ పెరుగుతున్న గోదావరి

**భద్రాచలం:** భద్రాచలంవద్ద గోదావరి నీటిమట్టం మళ్లీ పెరుగుతోంది. నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి 3.50 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేయడంతో మంగళవారం మధ్యాహ్నం 3 గంటల వరకు తగ్గుముఖం పడుతూ వచ్చిన గోదావరి నీటిమట్టం మళ్లీ పెరుగుతోంది. దీంతో బుధవారం సాయంత్రానికి భద్రాచలం వద్ద గోదావరి తొలి ప్రమాద హెచ్చరిక స్థాయి అయిన 43 అడుగులకు చేరే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ అధికారులు అంచనా వేస్తుఅంతకు ముందు సోమవారం రాత్రి 11 గంటలకు 38.5 అడుగలకు చేరిన గోదావరి నీటిమట్టం అర్ధరాత్రి ఒంటి గంటకు 38.5 అడుగులకు తగ్గింది. మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు 37.9 అడుగులకు తగ్గగా ఉదయం 6గంటలకు 37.3, 9గంటలకు 36.8, మధ్యాహ్నం 12 గంటలకు 36.4 అడుగులకు చేరింది. మధ్యాహ్నం 3 గంటలకు 36 అడుగులకు తగ్గి.. 4 గంటల నుం చి మళ్లీ క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలో సాయంత్రం 6 గంటలకు 36.3 అడుగులకు,రాత్రి 11 గంటలకు 38.3 అడుగులకు పెరిగింది. బుధవారం సాయంత్రానికి తొలి ప్రమాద హెచ్చరిక స్థాయికి (43 అడుగులకు) చేరే అవకాశం ఉన్నట్టు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా గోదావరి స్నానఘట్టాలు నీటమునగడం, ప్రవాహం తొలి ప్రమాద హెచ్చరికకు చేరువవుతుండటంతో అధికారులు ముందు జాగ్రత్తగా గజ ఈతగాళ్లను మోహరించారు. అలాగే భక్తులను స్నానాలకు గోదావరిలోకి దిగకుండా నియంత్రిస్తున్నారు.

# తిరుపతి వెళ్లే భక్తులకు అలర్ట్

**తిరుపతి:** తిరుమల తిరుపతి దేవస్థానం నవంబర్ నెలకు సంబంధించిన దర్శన టిక్కెట్లు, సేవా కోటాలు, వసతి బుకింగ్‌ల ఆన్‌లైన్ తేదీలను విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే టీటీడీ షెడ్యూల్ ప్రకారం.. సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాద పద్మారాధన సేవలకు సంబంధించిన ఆర్జిత సేవా టిక్కెట్ల కోటా ఆగస్టు 18న వెబ్‌సైట్ ద్వారా విడుదల చేశారు. భక్తులు ఇవాళ(ఆగస్టు 20) వరకు ఎలక్ట్రానిక్ డిప్ కోసం నమోదు చేసుకోవచ్చని తెలిపింది. విజయవంతమైన దరఖాస్తుదారులు(ఆగస్టు 20) నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు చెల్లింపును పూర్తి చేయాలని టీటీడీ పేర్కొంది. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, అర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకర సేవా టిక్కెట్లు రేపు(ఆగస్టు 21) ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయని చెప్పుకొచ్చింది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, అనుబంధ దర్శన స్లాట్‌ల కోటా విడుదల చేయబడుతుందని వెల్లడించింది.కాగా, ఆగస్టు 23న అంగప్రదక్షిణం టోకెన్ల కోటా



ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్ట్ టిక్కెట్లు ఉదయం 11 గంటలకు విడుదల చేయబడతాయని టీటీడీ తెలిపింది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు, సీనియర్ సిటిజన్లు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న భక్తులకు ఉచిత ప్రత్యేక దర్శన టోకెన్ల కోటా విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. నవంబర్ నెలకు సంబంధించిన స్పెషల్ ఎంట్రీ దర్శనం టికెట్ రూ.300 కోటా ఆగస్టు 25న ఉదయం 10 గంటలకు విడుదల అవుతుందని స్పష్టం చేసింది. ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలకు వసతి కోటా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తుందని వివరించింది. భక్తులు తమ అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే అర్జిత సేవలు, దర్శన టిక్కెట్లు, వసతిని బుక్ చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తుంది.

## వైసీపీ జెండాలతో తిరుమలకు పాదయాత్ర

### - అడ్డుకుని 10మందికి పోలీసుల అనుమతి

**చంద్రగిరి(తిరుపతి):** లిక్కర్ కేసులో నిందితుడు ఎంపీ మిథున్‌రెడ్డి) ఆరోగ్యం బాగుండాలని తిరుమలకు పాదయాత్రగా వస్తున్న వైసీపీ కార్యకర్తలను చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. శనివారం వైసీపీ విద్యార్థి సంఘం నాయకుడు హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 30 మంది పీలేరు నుంచి



పార్టీ జెండాలతో తిరుమలకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు శ్రీనివాసమంగాపురానకి చేరుకున్నారు.పార్టీ జెండాలతో శ్రీవారిమెట్టు మార్గంలో వెళ్ళకూడదని డీఎస్పీ ప్రసాద్, సీఐ ఇమ్రాన్‌బాషా తెలిపారు. దీంతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు శ్రీవారి మెట్టు మార్గంలో ధర్నా చేశారు. పోలీసులు జోక్యం చేసుకుని 10 మందిని అనుమతిస్తామని చెప్పడంతో వారు అంగీకరించారు. అయితే 10 మంది కాకుండా పోలీసుల కళ్లు గప్పి మరో ఆరుగురు వెళ్ళారు. దీంతో టీటీడీ సెక్యూరిటీ, పోలీసులు అప్రమత్తమై ఆ ఆరుగురిని అదుపులోకి తీసుకుని చంద్రగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

# అమరావతిలో ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**అమరావతి :** అమరావతిలో రతనాటాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వ శ్రీకారం చుట్టింది. మంగళగిరి వద్ద లాంఛనంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లు దీనిని ప్రారంభించారు. మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్ ప్రాంగణంలో దాదాపు 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు అయ్యింది. ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా విలసిల్లేలా కార్యాచరణను సిద్ధం చేశారు. కుటుంబానికో పారిశ్రామికవేత్త నినాదాన్ని సాకారం చేయడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రిడ్ ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. అమరావతి కేంద్రంగా హబ్, తిరుపతి, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, అనంతపురంలో స్పోక్?లు ఏర్పాటు కానున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు టీజీ భరత్, నాదెండ్ల మనోహర్, టీసీఎస్ ఛైర్మన్ చంద్రశేఖరన్?లు పాల్గొన్నారు. పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకంవినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే



పారిశ్రామికవేత్తలకు పారదర్శకంగా ప్రోత్సాహకాలు కల్పించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక వేదిక కానుందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్? తెలిపారు. ఆలోచనలకు తగ్గ ఫలితాల సాధనే లక్ష్యంగా ఈ వేదిక పని చేస్తుందన్నారు. ఇందుకనుగుణంగా విద్యా వ్యవస్థ పునాదులు బలోపేతం చేసి విద్యార్థి దశ నుంచే ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ముందున్న సవాళ్లకు తగ్గట్టుగానే అవకాశాలను అందిపుచ్చుకునే కార్యాచరణతో పని చేస్తున్నట్లు చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రంలో పని చేస్తున్నందున దేశానికి ఏపీ ఆవిష్కరణల హబ్?గా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నా మన్నారు. వ్యాపారం అంటే లాభాలు మాత్రమే కాదని విలువలు, మానవత్వంతో కూడిన పని అని చాటిన మహనీయుడు రతన్ టాటా అని లోకేశ్ కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తికి ఈ వినూత్న ఆవిష్కరణల వేదికను అంకితమిస్తున్నట్లు తెలిపారు

## విశాఖలో లేడీ దొంగ హల్చల్ కంట్లో కారం కొట్టి చోరీ

**విశాఖ:** ప్రస్తుత సమాజంలో.. ఏ పనిలో అయిన మగవాళ్ళకు ధీటుగా ఆడవారు తయారవుతున్నారు అనడంలో అతిశయోక్తి లేదు. విద్యా రంగంలో కావచ్చు.. స్పోర్ట్స్‌లో కావచ్చు.. బిజినెస్‌లో కావచ్చు మేము ఏం తక్కువ కాదు అంటూ వారి ఉనికి చాటుకుంటున్నారు. మగవాళ్ళకు సమానంగా పనులు చేస్తూ.. దేనిలోనూ ఆడవారు తక్కువ కాదు అని నిరూపిస్తున్నారు. అయితే తాజాగా ఓ లేడీ కూడా మగవారితో పోటీ పడింది. పోటీ పడితే తప్పేంటి అంటారా... పోటీ పడింది.. చదువులోనో.. ఆటల్లోనో కాద్ అండి..



దొంగ తనంలో. అవును దొంగ తనంలో.. మగ దొంగలకు పోటీ ఇద్దామనుకుందో ఏమో.. మగ దొంగల మాదిరిగా నేరాలకు ఒడిగడుతోందివిశాఖలో లేడీ దొంగ రెచ్చిపోయింది. లాసెన్స్ బే కాలనీలో ఇంటి ఆవరణలో కూర్చొని ఉన్న మహిళ కంట్లో కారం కొట్టి.. చేతికి ఉన్న బంగారు గాజులను లాక్కెళ్లింది. స్థానికులు పట్టుకుందామని ప్రయత్నం చేసిన వారి చేతికి చిక్కకుండా.. పరారయ్యింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. అయితే.. పలు చోట్ల ఈ లేడీ దొంగ నేరాలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పోలీసులు తెలిపారు. త్వరలోనే ఆమెను అరెస్ట్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# గిరిజనుల అభివృద్ధికి చర్యలు : మంత్రి సంధ్యారాణి

**శ్రీశైలం :** గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు. శ్రీశైలంలో గిరిజన బహుళ ప్రయోజన మార్కెటింగ్ కేంద్రం భవన నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.కోటి మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రైబల్ మల్టిపర్పస్ మార్కెటింగ్ కేంద్రం గిరిజన సమాజానికి వరమని.. నిర్మాణం పూర్తయితే శ్రీశైలం, పరిసర ప్రాంతాల్లోని వారికి సామాజికంగా, ఆర్థికంగా ప్రయోజనం ఉంటుందన్నారు. గిరిజనులు ఉత్పత్తి చేసే వ్యవసాయ పంటలు, వనరులు, ఉత్పత్తులు, హస్తకళలు, చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తులను నేరుగా మార్కెట్‌కు చేరవేసే వేదికగా ఇది పనిచేస్తుందని చెప్పారు.గిరిజనులు మధ్యవర్తులు లేకుండానే ఉత్పత్తులకు మద్దతు ధరకు విక్రయించుకునే అవకాశం ఉంటుందన్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు



పెరగడంతో పాటు, గిరిజన యువతకు వ్యాపార అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కేంద్రాలు మరిన్ని ప్రాంతాల్లో స్థాపించి, గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ నల్లమల అడవుల్లో నివసిస్తున్న చెంచు గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను అందిపుచ్చుకొని చెంచులు అందరు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, జయసూర్య, గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుల దోపిడీని అడ్డుకుంటాం : వైసీపీ మాజీ మంత్రి కాకాణి

**అమరావతి :** ఏపీలో లిక్కర్‌కేసుతో పాటు మరో 6 కేసుల్లో రిమాండ్‌లో ఉన్న వైసీపీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి బెయిల్‌పై బుధవారం విడుదల అయ్యారు. దాదాపు 83 రోజుల పాటు వివిధ కేసుల్లో ఉన్న ఆయనకు అన్ని కేసుల్లో బెయిల్ మంజూరుకావడంతో నెల్లూరు జిల్లా సెంట్రల్ జైలు(నుంచి బయటకు వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై టీడీపీ, కూటమీ నాయకులు అక్రమంగా కేసులు పెట్టి జైలులో పెట్టారని, కేసులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కక్షపూరిత రాజకీయాల్లో




భాగంగానే తనపై కేసులు పెట్టారని ఆరోపించారు. సర్వేపల్లిలో టీడీపీ నాయకుడు సోమిరెడ్డి అవినీతికి అడ్డే లేకుండాపోయిం దని విమర్శించారు.ఈ దోపిడీని పోరాటం ద్వారా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. కేసులు కోర్టుల్లో ఉన్నందున తానేమి వాటిపై మాట్లాడడం భావ్యంకాదని అన్నారు. మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడి దుర్మర్గమని అన్నారు.

# సాక్షి మీడియాపై టీటీడీ చైర్మన్ పరువు నష్టం దావా

**తిరుమల,ఆగస్టు20:** టీటీడీపై అసత్య ప్రచారం విషయంలో సాక్షి మీడియాపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపరువు నష్టం దావా వేశారు. తిరుమలపై సాక్షిలో అసత్య ప్రచారం చేస్తున్నారని లీగల్ నోటీసులో తెలిపారు. సాక్షి మీడియా తక్షణమే టీటీడీకి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. టీటీడీకి రూ.10 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని నోటీసులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో బీఆర్ నాయుడు మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా తాను తొమ్మిది నెలల నుంచి పనిచేస్తున్నానని తెలిపారు బీఆర్ నాయుడు.రెండు లక్షల మందికి అన్నదానం..తిరుమల కొండపై అన్న ప్రసాదం సుమారు రోజుకు రెండు లక్షల మంది సేవిస్తున్నారని వివరించారు. అన్న ప్రసాదంలో వడలాంటి కొత్త పదార్థాలను చేర్చామని వెల్లడించారు. రద్దీ ఉండే ప్రాంతాల్లో కూడా అన్న ప్రసాదం సరఫరా జరుగుతోందని తెలిపారు. తిరుపతిలో స్థానికంగా ఉన్నవాళ్లకి నెలకు ఒకసారి శ్రీవారి దర్శనం గతంలో ఉండేదని.. మళ్లీ ఆ దర్శనాన్ని తాము పునరుద్ధరించామని చెప్పుకొచ్చారు. టీటీడీలో అన్యమతస్థులు ఎవరైతే పనిచేస్తున్నారో వాళ్లని వేరే డిపార్ట్‌మెంట్‌కి పంపించామని.. కొంతమందికి వాలంటరీ రిటైర్ట్‌మెంట్ ఇచ్చామని గుర్తుచేశారు బీఆర్ నాయుడు.టీటీడీలో అన్యమతస్థులపై చర్యలు.టీటీడీలో అన్యమతస్థులపై ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. తిరుమల కొండపైన క్యాంటీన్‌లను వైసీపీ నేతలు తీసుకొని మాఫియాలాగా చేస్తున్నారని మండిపడ్డారు. శ్రీవాణి దర్శనం సమయం



మార్చామని.. ఉదయం నుంచి రాత్రి వరకు కాకుండా వెంటనే జరిగేలా చూశామని వెల్లడించారు. వీఐపీ దర్శన టైమింగ్ కూడా మార్చామని తద్వారా సామాన్యులకు దర్శనం సులువు అవుతుందని వివరించారు. అలిపిరి వద్ద భద్రత కొంత ఆలస్యం అవుతుందని.. వాటి కోసం కొత్త ఎక్విప్‌మెంట్ సమకూర్చుకుంటున్నామని చెప్పుకొచ్చారు. టీటీడీ పేరిట నకిలీ వెబ్‌సైట్‌లను పెట్టిన వారిపై చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా టీటీడీ దేవాలయాలు ఉండాలని. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విన్నవించామని గుర్తుచేశారు బీఆర్ నాయుడు.కొత్త దేవాలయాల నిర్మాణం.టీటీడీలో మత మార్పిడిని నివారించడానికి కృషి చేస్తున్నామని.. అందుకు కొత్త దేవాలయాలు నిర్మించడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. హిందూ ధర్మ ప్రచారం కోసం ప్రత్యేక పుస్తకాన్ని భక్తులకు ఇస్తున్నామని వెల్లడించారు. సిమ్స్‌లో 600 పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. వాటిని వెంటనే భర్తీ చేయడానికి నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. శ్రీవారి ప్రసాదం నాణ్యత కోసం ప్రత్యేక ల్యాబ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. తాము ఎంత నిస్వార్థంగా పనిచేస్తున్న కొంతమంది పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. సాక్షి మీడియా హిందూ మతం మీద దాడి చేస్తోందని ఫైర్ అయ్యారు బీఆర్ నాయుడు.హిందూ ధర్మం అంటే జగన్‌కు పడదు..జగన్ మోహన్ రెడ్డి, భారతి రెడ్డి ఎప్పుడైనా తిరుపతికి వచ్చి శ్రీవారికి తలనీలాలు ఇచ్చారా..? వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదం తిన్నారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ ధర్మం అంటే వారికి పడదని.. అందుకే దాడులు చేస్తున్నారని.. వారు దాడులు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అని నిలదీశారు. తాము తప్పు చేస్తే చెప్పాలి కానీ ఇలా నిందలు వేయడం సరికాదని హితవు పలికారు. మీరు ఎవరితో అయినా పెట్టుకోండి తనతో పెట్టుకోవద్దని హెచ్చరించారు. తన మీద దాడి చేయండి.. కానీ వెంకటేశ్వర స్వామిని అడ్డం పెట్టుకొని అసత్య ప్రచారం చేయొద్దని హితవు పలికారు. వైసీపీ నేత భూమాన కరుణాకర్ రెడ్డి అవినీతి సామ్రాట్, డెకాయిట్ అని ఆరోపించారు. రూ.1600 వందల కోట్లు టెండర్లు ఇచ్చి పది శాతం పర్సెంట్ తీసుకున్నారని బీఆర్ నాయుడు విమర్శించారు.

## బెయిల్‌పై విడుదలైన కాకాణి కేసులు, జైళ్లు మాకు అడ్డు కాదంటూ వ్యాఖ్య

**నెల్లూరు జిల్లా :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎట్టకేలకు జైలు నుంచి విడుదలయ్యారు. దాదాపు 86 రోజులు పాటు నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయన.. ఇవాళ ఉదయం జైలు నుంచి బయటకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి కాకాణి పూజిత, ఎమ్మెల్సీలు మురళి, చంద్రశేఖర్ రెడ్డితో పాటు ఇతర వైసీపీ నేతలు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని



తెలిపారు. చిత్రవిచిత్రమైన కేసులు పెట్టారని.. ఏడు పీటీ వారెంట్‌లు జారీ చేశారని చెప్పారు. ఇలాంటి కేసులకు భయపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. మా లక్ష్య సాధనలో జైళ్లు అడ్డంకి కాదన్నారు. నెల్లూరు జిల్లా ప్రజలే తన ఆస్తి అని.. మాజీ మంత్రి (నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి) ఇంటిపై దాడి దుర్మార్గమని అన్నారు. సర్వేపల్లిలో సోమిరెడ్డి అవినీతికి అడ్డే లేకుండా పోయిందని.. ఆ దోపిడీని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వంపై పోరాటానికి మానసికంగా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# కావలిలో ఉద్రిక్తం వైసీపీ మాజీ ఎమ్మెల్యే కోసం గాలింపు

**నెల్లూరు, ఆగస్టు 20:** కావలిలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. స్థానిక ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డికి చెందిన క్రషర్ వద్ద వైసీపీ రౌడీ మూకలు బుధవారం దౌర్జన్యానికి దిగారు. ఆ క్రమంలో క్రషర్ సిబ్బందిపై మారణాయుధాలతో దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే.. క్రషర్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురి అదుపులోకి తీసుకుని.. పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈవిచారణలో పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి.ఆ క్రమంలో పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ ఎఫ్ఐఆర్‌లో వైసీపీ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డితోపాటు మరో నలుగురిని పోలీసులు నిందితులుగా చేర్చారు. అయితే వారిలో ఇద్దరు రౌడీ షీటర్లని పోలీసులు చెప్పారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డితోపాటు మరో ఇద్దరు నిందితుల కోసం పోలీసుల గాలింపు చర్యలు చేపట్టారు.అయితే వారి గాలింపు కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. మరోవైపు స్థానిక ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డిని హతమార్చేందుకు రామిరెడ్డి కుట్రలకు తెర



తీశారంటూ టీడీపీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. ఇక వైసీపీ శ్రేణులను రెచ్చగొట్టేలా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి స్వయంగా తానే సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈవిచారణలో పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి.ఆ క్రమంలో పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ ఎఫ్ఐఆర్‌లో వైసీపీ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డితోపాటు మరో నలుగురిని పోలీసులు నిందితులుగా చేర్చారు. అయితే వారిలో ఇద్దరు రౌడీ షీటర్లని పోలీసులు చెప్పారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డితోపాటు మరో ఇద్దరు నిందితుల కోసం పోలీసుల గాలింపు చర్యలు చేపట్టారు.అయితే వారి గాలింపు కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఈ మొత్తం వ్యవహారాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారు.

## మంత్రి లోకేశ్ చొరవ

### - విద్యాశాఖకు అదనంగా నిధులు మంజూరు చేసిన కేంద్రం

**అమరావతి :** విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో దేశంలోనే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. మునుపెన్నడూ లేనివిధంగా కేంద్రం నుంచి రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలోని వివిధ విభాగాలకు అదనంగా నిధులు మంజూరయ్యాయి. ఈ విద్యా సంవత్సరం సమగ్ర శిక్షణకు గతంలో కంటే అదనంగా రూ.432.19 కోట్ల నిధులను రాష్ట్రానికి కేంద్రం




మంజూరుచేసింది. మంత్రి లోకేశ్ చొరవతో నిధుల కేటాయింపు విషయంలో రాష్ట్రానికి కేంద్రం అధిక ప్రాధాన్యం ఇస్తోంది.సెకండరీ, సీనియర్ సెకండరీ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఐసీటీ ల్యాబ్స్, స్మార్ట్ తరగతులు, సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటుకు కేంద్రం ఈసారి రూ.167.46 కోట్ల అదనపు నిధులను మంజూరు చేసింది. దీంతోపాటు డైట్ కళాశాలలను సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా మార్చడానికి గతంలో 50 శాతం మాత్రమే నిధులు రాగా.. ఈ ఏడాది రూ.45 కోట్లకు గానూ 96 శాతం మేర రూ.43.23 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆదివాసీ విద్యార్థులకు వసతిగృహాల కోసం రూ.11 కోట్లు మంజూరుచేసింది.

# ట్రంప్‌తో భేటీలో డిజైనర్ సూట్‌తో జెలెన్‌స్కీ డ్రెస్సింగ్ స్టయిల్‌పై సర్వత్రా చర్చ



**ఉక్రెయిన్:** అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ ఎట్టకేలకు తన డ్రెస్సింగ్ స్టయిల్‌లో మార్పు చేశారు. రష్యా–ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం మొదలైనప్పటి నుంచి మిలిటరీ దుస్తుల్లోనే కనిపిస్తున్న ఆయన.. తాజాగా అమెరికా అధ్యక్షుడుడొనాల్డ్ ట్రంప్ తో జరిగిన సమావేశానికి బ్లాక్ కలర్ డిజైనర్ సూట్ లో హాజరై అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సమావేశంలో ఆయన వస్త్రధారణ ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది.ఈ సూట్‌ను ఉక్రెయిన్‌కు చెందిన ప్రముఖ డిజైనర్ విక్టర్ అనిసిమోవ్ (61) రూపొందించారు. అది కేవలం దౌత్యపరమైన సమావేశం కోసమే కాకుండా, శాంతి చర్చలకు ఒక 'లక్కీ చార్మ్'గా పనిచేస్తుందని డిజైనర్ ఆశాభావం వ్యక్తంచేశారు. జెలెన్‌స్కీ యుద్ధకాలపు ఇమేజ్‌కు, సాధారణ పౌర శైలిని జోడించే ప్రయత్నం చేశామని అనిసిమోవ్ తెలిపారు.వాషింగ్టన్‌లో జరిగిన సమావేశంలో జెలెన్‌స్కీ వస్త్రధారణను ట్రంప్ కూడా ప్రశంసించడం గమనార్హం. గత ఫిబ్రవరిలో వీరిద్దరి మధ్య జరిగిన సమావేశం కాస్త ఉద్రిక్తంగా సాగింది. ఆ సమయంలో జెలెన్‌స్కీ దుస్తులపై ఓ అమెరికన్ జర్నలిస్ట్ చేసిన విమర్శలను అనిసిమోవ్ తీవ్రంగా ఖండించారు. వారు మా జీవన విధానాన్ని అర్థం చేసుకోలేకపోతున్నారని నిరాశ కలిగిందని అప్పట్లో వ్యాఖ్యానించారు.కాగా రష్యాతో యుద్ధం ముగిసే వరకు సూట్ ధరించనని, గడ్డం కూడా గీయనని 2022లో జెలెన్‌స్కీ ప్రతిజ్ఞ చేశారు. అయినప్పటికీ ఈ కీలక సమావేశం కోసం ప్రత్యేకంగా సూట్ ధరించడం దౌత్య వర్గాల్లో ఆసక్తి రేకెత్తించింది. పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు, నాటో సమావేశంలో కూడా జెలెన్‌స్కీ అనిసిమోవ్ రూపొందించిన దుస్తులనే ధరించారు.

# అవయవ దానానికి ముందుకు వచ్చిన ఆర్మీ చీఫ్ దంపతులు




**న్యూఢిల్లీ:** ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆయన భార్య సునీత ద్వివేది తమ అవయవాలను మరణాంతరం దానం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. మరణాంతరం అవయవ దానం చేయడం ద్వారా ఒక వ్యక్తి అనేక మంది ప్రాణాలను కాపాడగలుగుతారు. అవయవ దానంపై చైతన్యం పెంచేందుకు హర్యానాలోని చండీమందిర్ మిలటరీ స్టేషన్‌లో జరిగిన అవగాహన కార్యక్రమంలో అవయవ దానం ప్రాధాన్యతను ఈ సందర్భంగా ఆర్మీ చీఫ్ వివరించారు. పౌరులు, ముఖ్యంగా యువకులు, డిఫెన్స్ సిబ్బంది ఈ మహోన్నత ఆశయం కోసం ముందుకు రావాలని, అవయవ దానాన్ని జాతీయ ఉద్యమంగా చేపట్టాలని కోరారు. నేషనల్ ఆర్గాన్ డొనేషన్ అండ్ ఎలొకేషన్ ప్రోగ్రాం కింద మార్పులు చేపట్టం జరిగిందని, అవయవాల కేటాయింపులు ఇప్పుడు మహిళా రెసిపెంట్స్‌కు, డోనార్ ఫ్యామిలీస్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. మరింత మంది డోనార్లు ముందుకు వచ్చేందుకు ఇది ఉపకరిస్తుందన్నారు.ఏటా సుమారు 20,000 అవయవాల మార్పిడి (ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్స్) ఇండియాలో జరుగుతున్నాయని, గ్లోబల్ ర్యాకింగ్‌లో అమెరికా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉందని చెప్పారు. సరిహద్దులను రక్షించడమే కాకుండా సమాజ సంక్షేమం కూడా ఆర్మీ బాధ్యత కావాలని అన్నారు. ఈ బాధ్యతకు కొనసాగింపే అవయదానమని పేర్కొన్నారు.

# ముంబయిలో వరదలకు ఆరుగురు మృతి



**మహారాష్ట్ర:** మహారాష్ట్రలో వర్షాలు దంచికొడుతున్నాయి. ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు వరదలు పోటెత్తుతున్నాయి. 24గంటల్లో వర్షాలు, వరద సంబంధిత ఘటనల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయినట్లు మహారాష్ట్ర విపత్తు నిర్వహణశాఖ పేర్కొంది. నాందేడ్ జిల్లాలో వరదల కారణంగా ఐదుగురు వ్యక్తులు గల్లంతైనట్లు సమాచారం. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో మొత్తం 18 ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, ఆరు ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను మోహరించినట్లు అధికారులు పేర్కొన్నారు. ముంబయిల వర్షాల కారణంగా ట్రాక్‌లపై భారీగా వరద నీరు చేరడంతో మంగళవారం ఉదయం నిలిచిన హార్బర్ రైలు సేవలు దాదాపు 15గంటల తర్వాత బుధవారం తెల్లవారు జామున 3గంటలకు తిరిగి ప్రారంభమయ్యాయని సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ స్వాపిల్ నీలా తెలిపారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్, థానే మధ్య ప్రధాన లైన్ సేవలు మంగళవారం రాత్రి 7:30 గంటలకు తిరిగి ప్రారంభించారు. అయితే, నవీ ముంబయిని దక్షిణ ముంబయితో అనుసంధారించే హార్బర్ లైన్ రాత్రి సమయంలో మూసివేశారు. అనేక ప్రాంతాల్లో నీరు పట్టాలపైకి చేరుకుంది. బుధవారం ఉదయం నుంచి అన్ని ప్రజా రవాణా సేవలు, బస్సులు, స్థానిక రైళ్లు, మెట్రో సర్వీసులు సాధారణంగా పని చేస్తున్నాయని దికారులు తెలిపారు. మరో వైపు భారీ వర్షం కురుస్తుందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో అత్యవసరమైతేనే రైల్‌లో ప్రయాణించాలని, అప్రమత్తంగా ఉండాలని రైల్వేశాఖ ప్రయాణికులకు సూచించింది. పలు రూట్లలో బుధవారం సైతం రైళ్లను చేసినట్లు పశ్చిమ రైల్వే తెలిపింది. డీఆర్‌ఎం, ముంబయి సెంట్రల్ మార్గంలో వరద కారణంగా స్థానిక రైలు సేవలను రద్దు చేసినట్లు పేర్కొంది. ప్రయాణాలు వీలైనంత వరకు ఇబ్బంది లేకుండా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పింది.

# ఒక్కసారిగా కుప్పకూలిన భవనం ముగ్గురు దుర్మరణం



**ఢిల్లీ :** భవనం కుప్పకూలిన ఘటనలో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. దేశ రాజధాని ఢిల్లీ లోని దర్యాగంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటనపై సమాచారం అందిన వెంటనే ఢిల్లీ స్థానిక అధికారులు, ఢిల్లీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు.ప్రమాదంలో మరణించిన ముగ్గురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ ఆస్పత్రికి తరలించారు. కాగా ఘటనా స్థలంలో భవన శిథిలాల తొలగింపు కొనసాగుతోందని పోలీసులు చెప్పారు. ఘటనకు కారణాలపై నిర్ధారణకు వచ్చిన తర్వాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# జమ్మూ కశ్మీర్‌కు మళ్లీ రాష్ట్ర హోదా లోక్‌సభలో మూడు బిల్లులను ప్రవేశపెట్టిన కేంద్రం



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం మూడు బిల్లులను ప్రవేశపెట్టింది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జమ్మూ కశ్మీర్ పునర్య వ్యస్థీకరణ సవరణ బిల్లు, యూటీల సవరణ బిల్లు, 130వ రాజ్యాంగ సవరణ బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. అయితే, ఈ మూడు బిల్లులను వ్యతిరేకిస్తూ లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు. ఈ మూడు బిల్లులు రాజ్యాంగ వ్యతిరేకమని కాంగ్రెస్ ఆరోపించింది. విపక్ష ఎంపీల నిరసనల మధ్య లోక్‌సభ వాయిదా పడింది. బిల్లులను ప్రవేశపెట్టే సమయంలో కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ.. అమిత్ షా అరెస్టయిన సందర్భంలో నైతికత ప్రదర్శించారా ప్రశ్నించారు.దీనికి హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ.. తనపై ఆరోపణలు వచ్చిన సమయంలో.. అరెస్టుకు ముందే నైతికంగా రాజీనామా చేశానన్నారు. కోర్టు తనను నిర్దోషిగా ప్రకటించే వరకు ఏ రాజ్యాంగ పదవిని చేపట్టలేదన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మూడు బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపాలని స్పీకర్‌కు సిఫారసు చేశారు. ఈ సమయంలో ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టించాయి. ప్రతిపక్షాలు బిల్లు కాపీని చించి కేంద్ర హోం మంత్రి వైపు విసిరేశారు. స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను మధ్యాహ్నం 3 గంటల వరకు వాయిదా వేశారు.జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హక్కులు కట్టబెట్టిన ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆరేళ్లు కావొస్తోంది. 2019 ఆగస్టు 5న ఈ ఆర్టికల్‌ను తొలగించి.. జమ్ము కశ్మీర్, లద్దాఖ్ అని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించింది కేంద్రం. తిరిగి జమ్ముక శ్మీర్‌కు రాష్ట్ర హోదా కట్టబెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతున్నది. ఈ క్రమంలోనే బుధవారం లోక్‌సభలో జమ్మూకశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ సవరణ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టింది.

# లోక్‌సభలో ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి




**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలు పెచ్చు మీరాయి. అలాంటి వేళ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025'ను కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం.. ఈ – స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం, ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. అలాగే యువత, కుటుంబాలను ఆర్థిక, మానసిక, సామాజిక ముప్పుల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకు వస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఫాంటసీ స్పోర్ట్స్, రమ్మీ, పోకర్ వంటి గేమ్స్‌పై నిషేధం విధిస్తారు.ఈ – స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు తెలుపుతోంది. తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుంది. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధంబ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఏర్పాటుకు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్షలు, రూ. కోట్లాది జరిమాన విధిస్తారు. డిజిటల్ ఇండియాలో సమతుల్యత, వినూత్నతకు ప్రోత్సాహం, సమాజ రక్షణకు ఈ బిల్లు పాటుపడుతుందని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

# పెట్రోల్ పోసి టీచర్‌కు నిప్పు పెట్టి విద్యార్థి




**భోపాల్, ఆగస్ట్ 20:** స్కూల్‌లో పాఠం చెప్పిన టీచర్‌పై పెట్రోల్‌తో దాడి చేసి.. ఆమెను ఒక విద్యార్థి తీవ్రంగా గాయ పరిచాడు. ఈ దారుణ సంఘటన మధ్యప్రదేశ్ నర్సింగ్‌పూర్ జిల్లాలోని కొత్వాలి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. 18 ఏళ్ల సూర్యాంశ్ కొచ్చార్.. తనకు స్కూల్‌లో పాఠం చెప్పే టీచర్‌పై ప్రేమ పెంచుకున్నాడు. ఈ విషయాన్ని స్కూల్ టీచర్‌కు తెలిపారు. దీంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఇదే విషయాన్ని స్కూల్ యాజమాన్యం దృష్టికి టీచర్ తీసుకు వెళ్లింది. దీంతో సూర్యాంశ్ కొచ్చార్‌పై స్కూల్ యాజమాన్యం సస్పెన్షన్ వేటు వేసింది. ఆ క్రమంలో అతడికి స్కూల్ యాజమాన్యం టీసీ ఇచ్చి పంపించేసింది.అనంతరం అతడు మరో స్కూల్‌లో జాయిన్ అయ్యారు. అయితే ఆగస్టు 15. స్వాతంత్ర్య దినోత్సవం. ఈ సందర్భంగా స్కూల్ టీచర్ కొత్త చీర కట్టుకుంది. ఈ సందర్భంగా ఆమెను సూర్యాంశ్ కామెంట్ చేశాడు. దీంతో ఆగ్రహించిన టీచర్.. అతడిపై మండిపడింది. ఈ నేపథ్యంలో ఆమెపై అతడు కోపాన్ని పెంచుకున్నాడు. అందులోభాగంగా ఆగస్టు 18వ తేదీన పెట్రోల్ బాటిల్‌ను టీచర్ ఇంటికి తీసుకు వెళ్లాడు. ఆ తర్వాత ఆమె శరీరంపై పెట్రోల్ జల్లాడు. అనంతరం అగ్గిపుల్ల వెలిగించి.. ఆమెకు నిప్పంటించాడు. అక్కడ నుంచి అతడు పరారయ్యాడు.స్థానికులు వెంటనే స్పందించి.. ఆమెను ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. అయితే ఆమెకు తీవ్ర గాయాలైనా.. ప్రాణానికి ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు స్పష్టం చేశారు. మరోవైపు ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగా సూర్యాంశ్ కోసం పోలీసులు ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు డోంగర్గావ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాళ్యాణ్ పూర్‌లో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. బాధితురాలి వాంగ్మూలం తీసుకున్న తర్వాత.. అతడిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వివరించారు.

# మా సభలకు అంతరాయం కల్పించేందుకు కుట్ర



**చెన్నై:** అన్నాడీఎంకే ప్రచారసభలోకి ఖాళీ అంబులెన్స్ రావడంపై ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీసీఎం ఎడప్పాడి పళనిస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మక్కలై కాప్పోం–తమిళగత్తై మీడ్పోం' నినాదంతో గత నెల 7న ప్రారంభించిన ఈపీఎస్ ప్రచారయాత్రలో భాగం గా సోమవారం రాత్రి వేలూరు సమీపంలోని అనైకట్టు ప్రాంతంలో ఈపీఎస్ రోడ్‌షో నిర్వహించారు. ఈపీఎస్ ప్రసంగిస్తున్న సమయంలో ఉన్నట్లుండి అక్కడకు ఖాళీ అంబులెన్స్ రావడంతో సభలో ఉన్నవారు ఆందోళనకు గురయ్యారు దీనిపై స్పందించిన ఈపీఎస్ ఇది డీఎంకే కుట్రేనని, తాను పాల్గొంటున్న ప్రచారసభల్లో ప్రజలు భారీసంఖ్యలో తరలివస్తుండటాన్ని చూసి ఓర్వలేక సభను భగ్నం చేసేందుకు ఇలా ఖాళీ అంబులెన్సును పంపించారని దుయ్యబట్టారు. సభలోకి దూసుకొచ్చిన వాహనం వల్ల ప్రజలకు గాయాలైతే తనపై నిందమోపవచ్చని, తాను ఇంతవరకు పాల్గొన్న 30 సభల్లో డీఎంకే నేతలు ఇలాంటి చేష్టలకు పాల్పడ్డారని, ఇలాంటి నీచ సంస్కృతికి ప్రజలే బుద్ధి చెప్తారన్నారు.తాను పాల్గొనబోయే తదుపరి సభలో రోగిలేకుండా అంబులెన్స్ వస్తే ఆ డ్రైవరే అదే అంబులెన్స్‌లో రోగిగా ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తుందని ఈపీఎస్ వ్యాఖ్యానించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను గోల్డెన్ అవర్‌లోగా ఆస్పత్రులకు తరలించే అంబులెన్స్‌లకు దారివ్వాల్సిన బాధ్యత వాహన చోదకులదని, అయితే రోగిలేకుండా జనంలోకి అంబులెన్స్ రావడం మంచి పద్ధతి కాదన్నారు. వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకేను ఎదుర్కొనే ధైర్యంలేకే అధికార పార్టీ కుయుక్తులు పన్నుతోందని, వీటికి తాము భయపడేదిలేదని ఈపీఎస్ తేల్చిచెప్పారు. ధరల పెంపును నియంత్రించలేని డీఎంకే ప్రభుత్వం ప్రతిపక్షాలకు పెరుగుతున్న ప్రజాదరణతో ఓటమి భయం పట్టుకుందన్నారు.దేశంలోనే ఉన్నత విద్యను చదువుకుంటున్న విద్యార్థులు అధికంగా ఉన్న రాష్ట్రంగా తమిళనాడును ముందుకు నడిపి చరిత్ర సృష్టించిన ఘనత అన్నాడీఎంకే ప్రభుత్వానిదేనని, అనైకట్టులో కొత్తగా రెండు ఆర్ట్స్ కళాశాలలను ప్రారంభించింది కూడా తామేనన్నారు. అదేవి ధంగా అనైకట్టును కొత్త తాలూకాగా ప్రకటించడం, అగడంలో చెక్‌డ్యాం నిర్మించడం, అరియూర్‌లో రైల్వేవంతెన ఏర్పాటు చేసి వాహనాల రద్దీని తగ్గించామన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీ యే కూటమి అభ్యర్థిగా తమిళనాడుకు చెందిన సీబీ రాధా కృష్ణన్‌ను ప్రకటించడంపై హర్షం వ్యక్తంచేసిన ఈపీఎస్ ఆయ నకు ఓటేసి గెలిపించాలని డీఎంకే సహా అన్ని పార్టీలను కోరారు.

# భారీ వర్షం నాలుగు గంటల రెస్క్యూ ఆపరేషన్





**మహారాష్ట్ర :** రాజధాని ముంబై లో సాంకేతిక సమస్య కారణంగా ఎత్తయిన ట్రాక్‌పై నిలిచిపోయిన మోనోరైలు లో 582 మంది ప్రయాణికులు చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. వారందరినీ అధికారులు సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు. ఎడతెరపి లేకుండా భారీ వర్షం కురుస్తున్నా రెస్క్యూ సిబ్బంది ఏకంగా నాలుగు గంటలపాటు శ్రమించి వారందరినీ రక్షించారు. దాంతో పెను ప్రమాదం తప్పింది.అయితే రైలులోని 582 మంది ప్రయాణికులు నాలుగు గంటలపాటు బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వచ్చింది. అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టడంతో అందరూ సురక్షితంగా బయటపడ్డారు. మంగళవారం సాయంత్రం 6.15 గంటల సమయంలో ప్రయాణికులతో కిక్కిరిసి ఉన్న మోనోరైలు భక్తిపార్క్ చెంబూర్ స్టేషన్ల మధ్య ఒక్కసారిగా ఆగిపోయింది. సాంకేతిక సమస్యవల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడంతో రైలు కదలలేదు.సమాచారం అందుకున్న బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్కై ల్యాడర్ల సహాయంతో నాలుగు గంటలపాటు శ్రమించి, రైలులో చిక్కుకున్న ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందకు దించారు. ఈ ఘటనలో ఊపిరాడక అస్వస్థతకు గురైన 12 మంది ప్రయాణికులను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉందని, త్వరలోనే డిశ్చార్జి చేస్తామని వైద్యులు తెలిపారు.రైలు అరగంట ఆలస్యంగా రావడంతో ప్రయాణికులతో కిక్కిరిసిపోయిందని, తాను సాయంత్రం 5.30 గంటల నుంచి రైలులోనే ఉన్నానని, రైలు ఆగిపోయిన ఒక గంట తర్వాత సహాయక చర్యలు మొదలయ్యాయని ప్రమాదం నుంచి బయటపడిన ఒక ప్రయాణికుడు తెలిపారు. కాగా ఈ ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ప్రయాణికుల భద్రతకే తమ ప్రథమ ప్రాధాన్యమని, ఎవరూ ఆందోళన చెందవద్దని ఎక్స్ ద్వారా భరోసా ఇచ్చారు.ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించినట్లు సీఎం ఫడ్నవీస్ తెలిపారు. భారీ వర్షాలవల్ల హార్బర్ లైన్ మూసివేయడంతో ప్రయాణికులంతా మోనోరైలును ఆశ్రయించారని, రద్దీ పెరగడంతో విద్యుత్ వ్యవస్థపై భారం పడి లోపం తలెత్తిందని ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.. ముంబైలో మిథీ నది ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో ఐదు వందల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఛత్రపతి శివాజీ టెర్మినస్ నుంచి కుర్లా రైల్వే స్టేషన్ల మధ్య రైలు పట్టాలపై 8అంగుళాల ఎత్తులో నీరు నిలిచిపోయింది. దీంతో ఆ మార్గంలో రైలు సర్వీసులను నిలిపివేశారు. ముంబైలో ఆగస్టులో కురిసే మొత్తం సగటు వర్షపాతంలో దాదాపు సగం వాన ఈ రెండు రోజుల్లోనే కురిసిందని అధికారులు వెల్లడించారు. స్కూళ్లకు ఇప్పటికే సెలవులు ప్రకటించారు. బాంబే హైకోర్టు కూడా బుధవారం మధ్యాహ్నం 12.30గంటల వరకే పని చేసింది.భారీ వర్షాలతో ముంబైలో మోనో రైలు మధ్యలోనే ఆగిపోయింది. ఆ సమయంలో అందులో దాదాపు 500మంది ప్రయాణికులు ఉన్నారు. కరెంటు సరఫరాలో సమస్యతోనే రైలు నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. మైసూరు కాలనీ, భక్తి పార్క్ స్టేషన్ల మధ్య సాయంత్రం 6.15గంటలకు రైలు ఆగిపోయింది. ప్రయాణికులు రెండు గంటల పాటు అందులోనే ఉండిపోయారు. అధికారులు కిటికీలు పగులగొట్టి క్రేన్లు, నిచ్చెనల సాయంతో వారిని కిందికి దింపారు.

# పేదల పక్షపాతి...జస్టిస్ సుదర్శన్ రెడ్డి



ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. బలాబలాలు గమనిస్తే ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. ఎందుకంటే ఎన్‌డిఎ కూటమికి తగినంత బలం ఉంది. అయితే ఇక్కడ అభ్యర్థుల గుణగణాలు, వారి వ్యక్తిత్వం పరిశీలిస్తే ఇద్దరూ వజ్రం తునకలే. వారివారి రంగాల్లో వారు తమ నిజాయితీతో బతుకుతున్న వారే. ఇప్పటివరకు 16 ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్‌దయాళ్‌శర్మలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి. ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2017లో తొలిసారి జరిగిన ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడుపైన ప్రతిపక్షాలు గోపాలకృష్ణ గాంధీని నిలబెట్టాయి. 2022లో జరిగిన ఎన్నికలో జగదీప్‌ధన్‌ఖడ్‌పై కర్ణాటకకు చెందిన మార్గరెట్ అల్వాను రంగంలోకి దింపాయి. ఇప్పుడు తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ మూడు ఎన్నికల్లో ప్రతిపక్షాల నుంచి దక్షిణాదివారే అభ్యర్థులు కావడం విశేషం.ఈ పోటీ ఎలా ఉన్నా..ఎవరు గెలిచినా విభిన్న వ్యక్తిత్వాల కలగిన ఇద్దరు వ్యక్తుల గుణగణాలను తెలుసుకునే అవకాశం కలిగింది.ప్రధానంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయ కోవిదుడు. నిక్కచ్చిగా,నిర్మొహమాటంగా ఉండే వ్యక్తి. ఆయన సుప్రీం న్యాయమూర్తిగా ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుంది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. అంకుమించి పేదల పక్షపాతిగా పేరుంది. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అనుకూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారన్నది తెలుస్తుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నిలవనున్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా చేరారు. హైదరాబాద్ సిటీ- సివిల్‌కోర్టు, హైకోర్టుల్లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988-90 మధ్య హైకోర్టులో ఆంధప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలలపాటు- కేంద్ర ప్రభుత్వం తరపున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గానూ పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి న్యాయ సలహాదారుగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. ఆనాటి గోవా సిఎం పణిక్కర్ ఏరికోరి సుదర్శన్ రెడ్డిని లోకాయుక్తకు నియమించారు. ఓ రకంగా సుదర్శన్ రెడ్డి నిజాయితీ కారణంగానే ఈ పదవి దక్కింది. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరించారు. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్రవాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళాశాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మిషన్‌లు నిరాకరించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షించడంలో భాగంగా... న్యాయమూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్‌లను అనుమతించ రాదని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ అసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. అసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. గెలుపోట ములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు- కనపడుతోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో నిజాయితీతో నడిచిన న్యాయకోవిదుడు. సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందేనని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక నేరస్థులపై ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. వారిపై దర్యాప్తు చేసేందుకు సిట్‌ను నియమించాలని ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లను ఆదివాసీలతోనే తుదముట్టించేందుకు ఏర్పర్చిన సల్వాజుడుంను రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సంచలన తీర్పు ఇచ్చారు. సామాన్యులను, ముఖ్యంగా చదువు రాని అమాయక ఆదివాసీ యువతను హింసాకాండకు పాల్పడేందుకు ప్రోత్సహించకూడదని, ఇలాంటి అనైతిక మార్గాలను రాజ్యాంగ విలువలు అనుమతించ బోవని ఆయన విస్పష్టీకరించారు.

# రాధాకృష్ణన్ ఎంపికలో ఆర్ఎస్ఎస్ ప్రధాన పాత్ర



## మోడీ ఏకపక్ష నిర్ణయాలపై కన్నేసిన సంఘ్

**న్యూఢిల్లీ,ఆగస్ట్20:** మోడీ ప్రధాని అయిన తరవాత బిజెపిలో ఉన్న సీనియర్లను ఒక్కొక్కరినే తప్పిస్తూ తనకు ఎదురులేకుండా చేస్తూ పోతున్నారు. 11 ఏళ్లుగా అదే సాగింది. వాజపేయి - అద్వాణీ తరానికి చెందిన వారందరినీ తప్పించిన తీరును చూశాం. అంతెందుకు అద్వానీనే తప్పించాడు. ఇలాగురుభక్తిని ప్రకటించుకున్నారు. రామ్‌నాథ్ కోవింద్ కాకుండా తొలిసారే అద్వానీని రాష్ట్రపతిగా నిలిపే అవకాశం వచ్చినా తెలివిగా వ్యవహరించారు. దీంతో అద్వానీ రక్తం ధారపోసిన పార్టీలోనే చులకనకు గురయ్యారు. రాజ్యాంగ పదవిని అనుభవించే అవకాశం లేకుండా పోయింది. లేకుంటే మాజీ రాష్ట్రపతిగా అయినా అద్వానీ ఉండేవారు. ఇలా మురళీమనోహర్ జోషి లాంటి వారినికూడా పక్కన పెట్టేశారు. అలాగే వెంకయ్యనాయుడును కూడా ఉపరాష్ట్రపతిని చేసి, ఆయనను కూడా బిజెపికి దూరం చేశారు. ఉపరాష్ట్ర పతి కావడంతో తల్లిలాంటి పార్టీకి దూరం అయ్యానని ఇటీవల వెంకయ్యనాయుడు ఆవేదన చెందారు. తాజా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజ్‌నాథ్‌సింగ్‌ను నిలబెడతారని ప్రచారం జరిగింది. దీంతో రాజ్‌నాథ్‌ను కూడా తప్పించే ఎత్తుగడ మొదలయ్యిందని అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఆర్ఎస్ఎస్ రంగంలోకి దిగినట్లుగా కనిపిస్తోంది. ఈ మధ్య మోడీ కొంత దూకుడుగా వ్యవహరిస్తూ, ఆర్ఎస్ఎస్‌తో పనేముందన్న రీతిలో సాగారనే విమర్శలు వచ్చాయి. దీంతో 75 ఏళ్ల వ్యవహారంతో మోహన్ భగవత్ ఒక ఝలక్ ఇచ్చారు. అలాగే తెరవెనక కష్టపడుతున్న ఆర్ఎస్ఎస్‌ను కాదని సాగడం కష్టమని సంకేతాలు ఇచ్చారు. ఈక్రమంలో జగదీప్ దన్‌ఖడ్ స్థానంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి పదవికి నరేంద్రమోదీ ప్రభుత్వం ఎంపిక చేయడం చూస్తుంటే ఆర్ఎస్ఎస్ బలంగా తనముద్ర వేసిందని అనుకోవాలి. మామూలుగా అయితే తనకు నచ్చిన,నమ్మిన బంటును నియమించుకోవడం మోదీ అలవాటు చేసుకున్నారు. అయితే ఇటీవలి కాలంలో కీలకమైన పదవుల్లో ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారిని నియమించి, ఆ సంస్థను సంతృప్తిపరిచే ప్రయత్నాలను మోదీ చేయడం మారుతున్న పరిస్థితులకు నిదర్శనం. బీజేపీకి వారి అండదండలు అవసరం లేదని పార్టీ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా గత ఏడాది అన్నప్పుడున్న పరిస్థితులు వేరు. ఇప్పుడున్న పరిస్థితులకూ తేడా కనిపిస్తోంది. అందుకే అనివార్యంగా ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న రాధాకృష్ణన్ను ఎంపిక చేయక తప్పలేదు. ఓ రకంగా చెప్పాటంలే మోడీ నిరంకుశ విధానాలను గమనిస్తూ వచ్చిన ఆర్ఎస్ఎస్ మెల్లగా రంగంలోకి దిగందన్న ప్రచారం కూడా ఉంది. రేపటి బిజెపి అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఆర్ఎస్ఎస్ ప్రధాన భూమిక పోషిస్తుందనడంలో సందేహం లేదు. ఇకపోతే రాధాకృష్ణన్ కూడా సామాన్య వ్యక్తి కాదు. ఆయన తన 16 సంవత్సరాల వయసులో ఆర్ఎస్ఎస్‌కు అంకితమయ్యారు. 'సంఘ్' తిరుప్పూర్ టౌన్ సంఘ చాలక్‌గా తర్వాత జిల్లా సంఘ్ చాలక్‌గా పనిచేసిన తర్వాత 1974లో ఎమర్జెన్సీకి ముందు జనసంఘ్‌లో చేరారు. 1980లో భారతీయ జనతా పార్టీ ఏర్పడ్డప్పుడు రాధాకృష్ణన్ అటల్ బిహారీ వాజపేయికి సహాయకుడుగా ఉన్నారు. బీజేపీ భావజాలానికి ఆయన నిబద్ధత తిరుగులేనిది. తమిళనాడులో 19 వేల కిలోమీటర్ల పాటు- యాత్ర చేసి తమిళనాడులో బీజేపీ అంటే రాధాకృష్ణన్ అననట్లుగా పార్టీకోసం కృషి చేశారు. 1998లో రాధాకృష్ణన్ పోటీ- చేసిన కోయంబత్తూర్ నియోజకవర్గంలో ప్రచారం చేసేందుకు బీజేపీ నేత లాల్ కృష్ణ ఆడ్వాణీ వచ్చినప్పుడే ఆయన పాల్గొనాల్సిన ఎన్నికల సభలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ బాంబులు పేలి 85 మంది మరణించారు. ఒక పత్రికా విలేఖరికి ఇంటర్వ్యూ ఇవ్వడం వల్ల ఆడ్వాణీ కోయంబత్తూర్‌కు ఆలస్యంగా వచ్చారు. ఆయనకుస్వాగతం పలికేందుకు రాధాకృష్ణన్ విమానాశ్రయానికి రావండతో కోయంబత్తూరుకు వెళ్లలేదు. వారిద్దరూ సకాలంలో సభకు చేరుకుని ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో బాంబు పేలుళ్లను బట్టి అర్థంచేసుకోవచ్చు. సంఘ్‌ను రాధాకృష్ణన్ కోయంబత్తూర్‌లో బలోపేతం చేసినందుకే తీవ్రవాదులు ఆ ప్రాంతాన్ని ఎంచుకున్నారనేది స్పష్టమయింది. ఆ ఎన్నికల్లో కోయంబత్తూర్‌లో హిందూ ఓటర్లు సంఘటిత మై రాధాకృష్ణన్ అఖండ మెజారిటీతో గెలిచారు. ఈ క్రమంలో పరిణామాలను గమనిస్తే రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడంలో ఆర్ఎస్ఎస్ ముందున్నదన్నది స్పష్టం అయ్యింది. అందుకేనేమో మోడీ ఇటీవల తరచూ మోహన్ భగవత్ బాటలో నడుస్తున్నారు.

# ఢిల్లీలో అనూహ్య ఘటన

**సిఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి**

**సిఎం రేఖాగుప్తా చెంపపై కొట్టినయువకుడు**

**దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం అతిషి**



**న్యూఢిల్లీ,ఆగస్ట్20:** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ యువకుడు దాడి చేశాడు. బుధవారం ఉదయం సివిల్ లైన్స్‌లోని సిఎం అధికారిక నివాసంలో జరిగిన జన్ సున్వై కార్యక్రమంలో ఈ ఘటన జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వర్గాలు తెలిపాయి. నిందితుడిని సంఘటనా స్థలం నుండి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు మొదట ముఖ్యమంత్రికి ఫిర్యాదుగా ఒక పత్రాన్ని అందజేసి, ఆపై ఆమెపై దాడి చేసినట్లు- బిజెపి నాయకుడు ఒకరు తెలిపారు. సిఎం రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఈ సంఘటనను దురదృష్టకరం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి మొత్తం ఢిల్లీకి నాయకత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఢిల్లీ సిఎం భద్రతను కూడా యాదవ్ ప్రశ్నించారు. ఈ సంఘటన మహిళల భద్రతను కూడా బహిర్గతం చేస్తుంది. ఢిల్లీ సిఎం సురక్షితంగా లేకపోతే, ఒక సామాన్యుడు లేదా సాధారణ మహిళ ఎలా సురక్షితంగా ఉంటారు అని దేవేందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి బుధవారం ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు- లేదని అతిషి అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి అత్యంత ఖండించదగినది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, నిరసనలకు చోటు ఉంటుంది. కానీ హింసకు చోటు లేదు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము.

# ఢిల్లీ సిఎంపై దాడి కేసు


**• రాజ్‌కోట్‌కు చెందిన వ్యక్తిగా గుర్తింపు**

**న్యూఢిల్లీ,ఆగస్ట్20:** దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ వ్యక్తి దాడి చేయడం సంచలనం రేపింది. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు అతడిని గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన రాజేశ్ భాయ్ ఖిమ్జి భాయ్ సకారియాగా (41) గుర్తించారు. గుజరాత్‌లోనూ అతడిపై దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు దాడికి గల కారణాలు తెలుసుకొనే పనిలో పడ్డారు. ఈసందర్భంగా అతడి కుటుంబసభ్యులను విచారిస్తున్నారు. ముఖ్యమంత్రిపై సకారియా ఎందుకు దాడి చేశాడనే విషయంపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. నిందితుడి బంధువు జైల్లో ఉన్నాడని, అతడిని విడుదల చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేసేందుకు ముఖ్యమంత్రి అధికారిక నివాసానికి వచ్చినట్లు- వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వ్యవహారం ప్రస్తుతం కోర్టులో పెండింగులో ఉందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అయితే, వీటిని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది.మరోవైపు గుజరాత్‌లో నిందితుడి తల్లిని ప్రశ్నించిన అధికారులు, ఆమె నుంచి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. కుమారుడు దిల్లీ సీఎంను కలిసేందుకు వెళ్లిన విషయం తనకు తెలియదని ఆమె చెప్పినట్లు- సమాచారం. అతడు జంతు ప్రేమికుడని, ఇటీవల వీధి శునకాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో అసంతృప్తిగా ఉన్నాడని పేర్కొన్నట్లు- తెలుస్తోంది. అయితే, అతడి మానసిక పరిస్థితి బాగా లేదని, గతంలోనూ ఓసారి దిల్లీకి వెళ్లి వచ్చాడని పోలీసులకు వివరించినట్లు సమాచారం. ఇదిలాఉంటే, దిల్లీ సివిల్ లైన్స్‌లోని సీఎం అధికారిక నివాసంలో బుధవారం ఉదయం 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై రాజ్‌కోట్ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు.

# ఆసియా కప్‌పై అనుమానాలొద్దు

## కేంద్రం ఆదేశాల మేరకే బిసిసిఐ వెళుతుంది

### క్రికెటర్ సునీల్ గవాస్కర్



**ముంబై,ఆగస్ట్20:** ఆసియా కప్ కోసం టీమ్ఇండియా తన స్క్వాడ్‌ను ప్రకటించింది. పాకిస్థాన్ కూడా ఇప్పటికే జట్టును వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే, భారత్ - పాక్ మ్యాచ్ జరుగుతుందా లేదా అనేది ఇప్పటికీ అభిమానులకు అనుమానంగానే ఉంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌తో క్రికెట్ సంబంధాలనూ తెంచుకోవాలనే డిమాండ్లూ వచ్చాయి. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్‌లో పాక్‌తో భారత ఛాంపియన్స్ ఆడలేదు. ఇప్పుడు ఆసియా కప్‌లో ఏ నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఇందులో ఏ సంశయం వద్దని.. కేంద్ర ప్రభుత్వం ఏం చెబితే దానిని బీసీసీఐ, టీమ్ఇండియా ఫాలో అవుతుందని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ సూచించాడు. ఇలాంటప్పుడు ప్లేయర్లపై ఎవరూ విమర్శలు చేయొద్దని వ్యాఖ్యానించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌పై భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే.. దానిని అందరూ అనుసరించాలి. ఇందులో ఆటగాళ్లను విమర్శించకూడదు. బీసీసీఐ మాత్రం ప్రభుత్వం ఆదేశాలను పాటిస్తుంది. కాబట్టి, ఇదంతా కేంద్రంపై ఆధారపడి ఉంది. భారత ప్రభుత్వం నిర్ణయం మేరకే బీసీసీఐ ముందుకు వెళ్లాల్సిఉంటుందని గావస్కర్ స్పష్టంచేశాడు. ఆసియా కప్ కోసం ప్రకటించిన జట్టు- చాలా బాగుంది. లోతైన బ్యాటింగ్‌ను చూస్తే కుడి - ఎడమ కాంబినేషన్‌తో వైవిధ్యంగా ఉంది. ఇక సమతూకంతో ఎంపిక చేసిన బౌలింగ్ యూనిట్ కూడా సూపర్. ఇక శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్ ఇవ్వడం మంచి నిర్ణయం. ఇప్పుడు ఉప సారథిగా నియమించడం వెనక పెద్ద ప్రణాళికే ఉంది. భవిష్యత్తులో టీ-20 సారథిగా ఎంపిక చేసే అవకాశం లేకపోలేదని గావస్కర్ వ్యాఖ్యానించాడు.

# ఆసియా కప్ ఎంపిక



## శ్రేయస్కు చోటు దక్క పోవడం అన్యాయం

### మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప

**ముంబై,ఆగస్ట్20:** యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి టీ-20 ఫార్మాట్లో ఆసియా కప్ జరగనుంది. దీనికి సంబంధించి బీసీసీఐ 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టు-ను మంగళవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో స్క్వాడ్‌లో శ్రేయస్ అయ్యర్‌కు చోటు- కల్పించకపోవడం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప అన్నాడు. అయితే 2026లో జరగనున్న టీ-20 వరల్డ్‌కప్‌లో మాత్రం శ్రేయస్‌ను కచ్చితంగా ఆడించాలని సూచించాడు. టీ-20 వరల్డ్ కప్ కంటే ముందు భారత్ 18 టీ-20 మ్యాచ్‌లు ఆడనుంది. టీ-మ్ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో కీలకపాత్ర వహించిన శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. కానీ అతడు త్వరలోనే జట్టులో స్థానం సొంతం చేసుకుంటాడు. ఎందుకంటే అతడికి ఆ అర్హత ఉంది. శ్రేయస్ కచ్చితంగా వరల్డ్ కప్ ఆడే జట్టు-లో ఉండాలని రాబిన్ ఉతప్ప పేర్కొన్నాడు. అయితే శ్రేయస్ అయ్యర్‌కు జట్టులో స్థానం దక్కకపోవడంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడాడు. 'దీనిలో శ్రేయస్ తప్పు కానీ.. మా తప్పు కానీ లేదు. ఎందుకంటే మేం కేవలం 15 మందిని మాత్రమే ఎంపిక చేయగలం. అతడు తన అవకాశం కోసం ఎదురుచూడక తప్పదు' అని అన్నాడు. అలాగే అభిషేక్ శర్మ ఆల్‌రౌండర్ నైపుణ్యం వల్ల యశస్వి జైస్వాల్‌ను కాదని అతణ్ని ఎంపిక చేశామని అగార్కర్ వివరించాడు. 2026లో జరగనున్న టీ-20 వరల్డ్ కప్ కంటే ముందు టీ-మ్ఇండియా.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికాతో పొట్టిఫార్మాట్లో మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. శ్రేయస్ అయ్యర్ చివరిసారిగా టీ-మ్ఇండియా తరపున డిసెంబర్ 2023లో ఆస్ట్రేలియాపై జరిగిన టీ-20 మ్యాచ్‌లో తలపడ్డాడు. ఆ మ్యాచ్‌లో అతడు హాఫ్ సెంచరీతో రాణించాడు. అప్పటి నుంచి అతడు టీ-20 జట్టు-కు ఎంపికవడం లేదు. దేశవాళీల్లో నిలకడగా రాణిస్తున్నప్పటికీ అతడికి అవకాశాలు రావడం లేదు.

# వైస్ కెప్టెన్‌గా శుభమన్‌గిల్



## సంజూ శాంసన్ భవిష్యత్‌పై ప్రభావం

**ముంబై,ఆగస్ట్20:** టీ-20 ప్రపంచ కప్ సంగ్రామానికి మరో ఆరు నెలలే సమయం. ఆలోగా ఆసియా కప్ బరిలో టీ-మ్ఇండియా జట్టు- ప్రకటన జరిగిపోయింది. కెప్టెన్ సూర్యకు డిప్యూటీగా శుభ్‌మన్ గిల్ వచ్చాడు. ఇప్పుడందరి మదిలో ఓ ప్రశ్న మొదలైంది. వైస్ కెప్టెన్‌గా గిల్ రాక.. సంజుశాంసన్ భవిష్యత్తుకు ఏమైనా సమస్యగా మారనుందా పంత్ లేని లోటు-ను సంజు పూరిస్తాడా ఇటీవలే టెస్టు జట్టు సారథిగా ఎంపికైన శుభ్‌మన్ గిల్ మొదటి సిరీస్‌లోనే అదరగొట్టాడు. అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లోనూ అక్షర్ పటేల్‌ను కాదని గిల్‌కే వైస్ కెప్టెన్సీ అప్పగిస్తూ బీసీసీఐ సెలక్షన్ కమిటీ- నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే టెస్టు సారథిగా ఉన్న గిల్.. రాబోయే కాలంలో టీ-20, వన్డేలకూ నాయకత్వం వహించనున్నాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి. వన్డే ప్రపంచకప్ 2027తోపాటు- లాస్ ఏంజెలెస్ వేదికగా 2028 ఒలింపిక్స్ బరిలోకి దిగే జట్టును నడిపించే అవకాశం ఉంది. ఇప్పుడిది ఓపెనర్, సీనియర్ ఆటగాడు సంజుశాంసన్‌కు కొత్త తలనొప్పి తీసుకొచ్చే అవకాశం లేకపోలేదు. ఆసియా కప్‌లో రాణించడంతోపాటు- ఇతర సమీకరణాలు కలిసి వస్తేనే 'వరల్డ్' కప్ జట్టులోనూ చోటు- దక్కేది. ఆసియా కప్ కోసం యశస్వి జైస్వాల్‌ను కాదని మరీ అభిషేక్ శర్మకు జోడీగా సంజును మేనేజ్‌మెంట్ తీసుకుంది. వికెట్ కీపర్ జాబితాలో ముందుంటాడు. రిషభ్ పంత్ గాయం కారణంగా టోర్నీకి అందుబాటు-లో లేకపోవడం సంజుకు కలిసొచ్చింది. కానీ, పొట్టికప్‌లో మాత్రం కచ్చితంగా అతడి నుంచి తీవ్ర పోటీ- తప్పదు. పంత్ దూకుడు మనందరికీ తెలిసిందే. ఇప్పటివరకు పొట్టి ఫార్మాట్‌లో పెద్దగా రాణించకపోయినప్పటికీ.. టీ-20 ప్రపంచకప్‌లో మాత్రం తొలుత ప్రాధాన్యం ఇచ్చేది పంత్‌కే. ఎడమ చేతివాటంతోపాటు- గత పొట్టికప్‌లో వన్‌డౌన్‌లో కొన్ని విలువైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇప్పుడు ఆసియాకప్‌లో గిల్ వన్‌డౌన్‌లో ఆడినా.. 2026 టీ-20 కప్‌లో మాత్రం ఓపెనర్‌గానే బరిలోకి దిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అప్పుడు పంత్ మళ్లీ తన వన్‌డౌన్‌కే వస్తాడు. అయితే, ఇలాంటి క్లిష్ట సమయాల్లోనూ సంజుకు మరొక అవకాశం లేకపోలేదు. టీ-20ల్లో అద్భుతమైన రికార్డు ఉన్న సంజుశాంసన్ కొన్నాళ్లపాటు- ఫామ్ లేక ఇబ్బందిపడ్డాడు. గతేడాది చివరి నుంచి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ఇప్పుడు కలిసొచ్చింది. పొట్టి ఫార్మాట్‌లో వరుసగా రెండు సెంచరీలు బాదిన భారత క్రికెటర్‌గానూ రికార్డు సృష్టించాడు. ఇప్పుడు ఆసియా కప్‌లోనూ ఓపెనర్‌గా రాణిస్తే.. అతడిని పక్కనపెట్టడం మేనేజ్‌మెంట్‌కు సాధ్యపడదు. ఆసియా కప్‌తో పాటు- ఆరు నెలల వ్యవధిలో జరగబోయే టీ-20 సిరీసుల్లో ఏమాత్రం ప్రదర్శన సరిగా లేకపోయినా సంజు భవిష్యత్తు మరోసారి ప్రమాదంలో పడిపోవడం ఖాయం.

# యశస్వి జైలస్వాల్‌కు చోటు దక్కక పోవడం ఆశ్చర్యకరం

## • టీమిండియా స్పిన్నర్ అశ్విని రవిచంద్రన్



**ముంబై,ఆగస్ట్20:** ఆసియా కప్ 2025 కోసం భారత టీ-20 జట్టు-ను ప్రకటించిన తర్వాత, సెలక్షన్ కమిటీ- నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను జట్టులోకి ఎంపిక చేయకపోవడం టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఆశ్చర్యకరంగా ఉందని.. నిరాశ కలిగించిందని పేర్కొన్నాడు. జైస్వాల్‌ను ఇలా పక్కన పెట్టడం అన్యాయంగా అభిప్రాయపడ్డాడు. అద్భుతంగా ప్రదర్శిస్తున్న ఆటగాడికి ఇలాంటి అన్యాయం జరిగితే ఆటతీరును దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆయన తెలిపాడు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ- శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా తీసుకుని జట్టు-లోకి తీసుకోగా.. జైస్వాల్‌ను జట్టు- నుంచి తప్పించింది. ఈ నిర్ణయం పై అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించారు. 'జట్టు- కోసం నిస్వార్థంగా ఆడే యువ ఆటగాడు జైస్వాల్. ఇలా తప్పించబడడం చాలా బాధాకరం. అతను తన వ్యక్తిగత రికార్డులను కంటే జట్టు-ను ముందుపెట్టే ఆటగాడు. ఇలాంటి నిర్ణయం వల్ల అతను జట్టు-కు కాకుండా.. తన వ్యక్తిగత విజయాల కోసం ఆడే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది' అంటూ ఆందోళన వ్యక్తం చేశాడు. జైస్వాల్ ప్రదర్శనను గురించి మాట్లాడే సమయంలో -టె-స్టు క్రికెట్‌లో అవకాశం ఇచ్చిన వెంటనే తన ప్రతిభను అందిపుచ్చుకున్నాడు. ఇటీ-వల భారత -టె-స్ట్ బ్యాటర్లలో అతను అత్యంత విజయవంతంగా నిలిచాడు. ఏ ఫార్మాట్‌లో అవకాశం ఇచ్చినా, అతను జట్టు-కు అత్యుత్తమంగా రాణించాడు. ఇంత మంచి ఆటగాడికి జట్టు-లో చోటు- ఇవ్వకపోవడం అర్థం కావడం లేదని అశ్విన్ పేర్కొన్నారు. టీ-20 ఫార్మాట్‌లో జైస్వాల్ 165 స్ట్రయిక్ రేట్‌తో ఆడుతున్నాడని, ఎప్పటికప్పుడు జట్టు-కు ప్రాధాన్యత ఇస్తున్నాడని అశ్విన్ చెప్పాడు. జైస్వాల్ వంటి ఆటగాళ్లు దొరకడం చాలా కష్టమైన విషయం. బంతిని బాదాల్సినప్పుడే కాదు.. కష్టం వచ్చినప్పుడు కూడా శక్తితో ఆడేందుకు ప్రయత్నిస్తాడని.. అలాంటి ఆటగాళ్లను ప్రోత్సహించడం కంటే, ఇలా పక్కన పెట్టడం అసంబద్ధమని అశ్విన్ పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల జైస్వాల్ మళ్లీ తన కెరీర్‌ను మొదటి నుంచి పునరుద్ధరించుకోవాల్సి వచ్చే పరిస్థితి వచ్చిందని అశ్విన్ చెప్పుకొచ్చాడు. గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించడం ప్రస్తుత టోర్నీ కోసమే కాకుండా.. భవిష్యత్ కెప్టెన్సీని దృష్టిలో పెట్టు-కొని తీసుకున్న నిర్ణయంగా అశ్విన్ చెప్పుకొచ్చాడు. సెలక్టర్లు శుభ్‌మాన్ గిల్‌ను భవిష్యత్ కెప్టెన్‌గా పరిగణించే అవకాశం ఉందని.. బహుశా అన్ని ఫార్మాట్‌లకు కెప్టెన్‌గా కనిపించొచ్చని.. అయితే, ప్రతి ఫార్మాట్‌లో ఒకే ఒక కెప్టెన్ ఉండాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ సంజు సామ్సన్‌పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని అశ్విన్ తెలిపాడు. అత్యంత విచారకరమైన విషయం ఏమిటంటే గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించిన వెంటనే, సామ్సన్ స్థానానికి ముప్పు ఏర్పడిందని.. దీని అర్థం సంజు సామ్సన్ ఆడకపోవచ్చని.. శుభ్‌మాన్ గిల్ ఖచ్చితంగా ఆడుతాడని, ఓపెనర్‌గా వస్తాడని పేర్కొన్నారు. శామ్సన్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని.. గతేడాది టీ-20ల్లో మూడు సెంచరీలు చేశాడని గుర్తు చేశాడు.

# రోహిత్, కోహ్లీలకు షాక్.. వన్డే ర్యాంకింగ్స్‌లో ఇద్దరి పేర్లు మాయం..



టి-20, టెస్ట్ ఫార్మాట్‌లకు రిటైర్‌మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్న విషయం తెలిసిందే. 2027లో జరిగే వన్డే ప్రపంచకప్‌లో పాల్గొనాలని వీరిద్దరు భావిస్తున్నారు. అభిమానులు కూడా ఇదే కోరుకుంటున్నారు. అయితే మరోవైపు రోహిత్, కోహ్లీలు త్వరలోనే వన్డేలకు కూడా గుడ్‌బై చెప్పేస్తారనే మాట కూడా వినిపిస్తోంది. అయితే తాజాగా ఐసిసి రో-కోలకు షాక్ ఇచ్చింది. తాజాగా ప్రకటించిన వన్డే ర్యాంకుల్లో (ICC ODI Rankings) వీరిద్దరి పేరు కనిపించలేదు. ఆగస్టు 13న ప్రకటించిన ఐసిసి ర్యాంకుల్లో రోహిత్ 2వ స్థానంలో, కోహ్లీ 4వ స్థానంలో ఉండగా.. ఈ వారం ప్రకటించన లిస్ట్‌లో వీరిద్దరి పేరు మాయం అయింది.మొదటి స్థానంలో శుభ్‌మాన్ గిల్ అలాగే కొనసాగుతుండగా.. రెండో స్థానంలో పాకిస్థాన్ ఆటగాడు బాబర్ ఆజామ్ నిలిచాడు. అయితే దీని వెనుకగల కారణాలు స్పష్టంగా తెలియడం లేదు. సాధారణంగా ఓ ఫార్మాట్‌లో 9-12 నెలల కాలం పాటు ఒక మ్యాచ్ కూడా ఆడకపోతే.. ఆ ఆటగాడి పేరును ర్యాంకింగ్స్ (ICC ODI Rankings) నుంచి తొలగిస్తారు. కానీ, రోహిత్, కోహ్లీలు ఐదు నెలల క్రితం జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొన్నారు. దీంతో ఈ కారణం చేత వీరి పేరును తొలగించే అవకాశం లేదు. అయితే దీని వెనుక ఏదైనా కుట్ర ఉందా అని అభిమానులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

TO-DAY TELANGANA

# హరిహరవీరమల్లు ఓటిటిలో క్లైమాక్స్‌లో కట్స్



పవన్ కల్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా 'హరి హర వీరమల్లు' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ సినిమా థియేటర్ వెర్షన్‌లో కొన్ని మార్పులు చేసి ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చారు. థియేటర్‌లో ఈ సినిమా విడుదలైనప్పుడు ఇందులోని కొన్ని సన్నివేశాలపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని సీన్స్‌లోని వీఎఫ్‌ఎక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహించాల్సిందని కామెంట్స్ వినిపించాయి. ఇప్పుడు ఆ సన్నివేశాలను ఓటీటీ- వెర్షన్‌లో తొలగించినట్లు- సమాచారం. ముఖ్యంగా గుర్రపు స్వారీ సన్నివేశం, పవన్ కల్యాణ్ బాణం గురిపెట్టే సీన్స్‌ను థియేటర్లో విడుదలైన తర్వాత మార్పులు చేశారు. అయితే ఓటీటీలో ఈ సన్నివేశాలను పూర్తిగా కట్ చేశారని నెటిజన్లు పేర్కొంటున్నారు. క్లైమాక్స్‌లోనూ కొన్ని మార్పులు చేసినట్లు- తెలుస్తోంది. అసుర హననం పాట తర్వాత పార్ట్2 ప్రకటనతో సినిమాను పూర్తి చేశారట. -క్లైమాక్స్‌లో వచ్చే బాబీదేవోల్ సంభాషణలు, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తొలగించారట. మొత్తం మీద చిత్రబృందం దాదాపు 15 నిమిషాల ఫుటేజ్‌ను కట్ చేసి ఓటీటీలో విడుదల చేసినట్లు- తెలుస్తోంది. జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ మూవీ వన్‌మ్యాన్ షోగా పవన్ అభిమానులను ఆకట్టుకుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీని రెండు భాగాలుగా తెరకెక్కించారు.

# పరదా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది



సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోవడం మానేసినట్లు నటి అనుపమ పరమేశ్వరన్ కుండబద్దలు కొట్టారు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా తీశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె పంచుకున్నారు.


కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇలాంటి కామెంట్స్ విని బాధ పడేదాన్ని. అనుభవం వచ్చే కొద్దీ ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి. గతంలో ప్రతి పోస్ట్‌కు వచ్చిన కామెంట్స్ అన్నీ చదివేదాన్ని. ఇప్పుడు నేను చెప్పాలనుకున్న విషయం చెప్పేసి వదిలేస్తున్నా. ఎవరెన్ని మాటలన్నా మనం జీవితంలో ముందుకు వెళ్లాల్సిందే అని అర్థం చేసుకున్నప్పుడు ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయన్నారు. టిల్లు స్క్వేర్ తర్వాత నేను మాట్లాడే విధానంలోనూ మార్పు వచ్చింది. ఆ సినిమా విడుదలకు ముందు నాపై చాలా నెగెటివిటీ- వచ్చింది. రిలీజ్ అయ్యాక ప్రశంసలు వచ్చాయి. -ట్రైలర్ విడుదలయ్యాక నెగెటివిటీ- వస్తుందని తెలిసే ఆ పాత్రను ఎంపిక చేసుకున్నాను. అలాంటి రోల్స్‌ను అంగీకరించడమే ఒక సవాలు. వాటిని ఓకే చేయాలంటే ధైర్యం కావాలి. ఆ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఎన్నో ఇబ్బందికర మైన ప్రశ్నలు అడిగారు. అలాంటి ప్రశ్నలు కేవలం మహిళలనే అడుగుతారు. హీరోలను ఎందుకు అడగరు?. వాళ్లకు వ్యూస్ రావడం కోసమే అలా

# మంచి లవ్ స్టోరీ కోసం మోక్షజ్ఞ చూపు

## బాలయ్య వారసుడి ఎంట్రీపై నారా రోహిత్



నందమూరి అభిమానులతో పాటు- సినీ ప్రియులంతా బాల్య నటవారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా మోక్షజ్ఞ లుక్ కూడా ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నటుడు నారా రోహిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇండస్ట్రీకి వచ్చేందుకు ఈ నందమూరి వారసుడు చాలా ఆసక్తిగా ఉన్నాడని తెలిపారు. ఇటీవల మోక్షజ్ఞతో మాట్లాడినప్పుడు కూడా స్క్రిప్ట్ కోసం చూస్తున్నట్లు- చెప్పాడు. ఈ ఏడాది చివర్లో, లేదంటే వచ్చే సంవత్సరం ప్రారంభంలో అతని ఎంట్రీ ఉండే అవకాశం ఉంది. ఇండస్ట్రీకి రావడం కోసం అతడు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. సినిమాల కోసమే లుక్ మార్చుకున్నాడు. గతంలో లుక్ కంటే ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ కోసం వెతుకుతున్నట్లు- ఈ మధ్య కలిసినప్పుడు చెప్పాడు. అలాంటి కథ ఉంటే ఈ ఏడాదిలోనే ఎంట్రీ- ఉండే అవకాశం ఉందని నారా రోహిత్ తెలిపారు. బాలకృష్ణతో తన మల్టీ స్టారర్‌పై నారా రోహిత్ స్పందించారు. గతంలో స్క్రిప్ట్ రెడీ చేసినట్లు- చెప్పారు. కథ రెడీ చేశారు. మా ఇద్దరికీ లుక్ టెస్ట్ కూడా చేశారు. కథ నచ్చింది. కానీ, ఆ సమయంలో ఆయనకు వరుస సినిమాలు, ఎలక్షన్స్ ఉండడంతో అది పట్టాలెక్కలేదు. బాలయ్య నటించిన మరో సినిమాలోనూ నేను అతిథి పాత్రలో చేయాల్సిఉంది. కానీ, అది కూడా కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. ఆ సినిమా స్థానంలోనే ఆయన 'లెజెండ్' చేశారు. భవిష్యత్తులో బాలయ్యతో కలిసి నటించే అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆ రోజు కోసమే ఎదురుచూస్తున్నా అని నారా రోహిత్ చెప్పారు. ప్రస్తుతం నారా రోహిత్ నటించిన 'సుందరకాండ' విడుదలకు సిద్ధంగా ఉంది. ఆయన కథానాయకుడిగా కొత్త దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి తెరకెక్కించిన చిత్రమిది. శ్రీదేవి విజయ్‌కుమార్, వృతి వాఘని కథానాయికలు. ఈనెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల



ముందుకురానుంది.

# ఫౌజీ నుంచి ప్రభాస్ లుక్ లీక్

## అలాంటివి షేర్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక



హను రాఘవపూడి, ప్రభాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న 'ఫౌజీ' సినిమా నుంచి ప్రభాస్ లుక్ లీకైంది. అందులో ఈ హీరో వింటేజ్ లుక్‌లో కనిపించడంతో అది క్షణాల్లో వైరలైంది. నెటిజన్లు దాన్ని తెగ షేర్ చేశారు. తాజాగా దీనిపై నిర్మాణ సంస్థ స్పందించింది. కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఈ సినిమా కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారని మాకు తెలుసు. చిత్రీకరణ సమయంలో సెట్స్ నుంచి ఓ ఫొటో బయటకు వచ్చిన విషయం మా దృష్టికి వచ్చింది. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని ఇచ్చేందుకు మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఇలాంటి లీక్‌లు మా టీమ్ నైతికతను దెబ్బతీస్తాయి. అనధికారికంగా ఎవరైనా ఈ సినిమా ఫొటోలు షేర్ చేస్తే వారి ఖాతాలను తొలగించడమే కాకుండా సైబర్ నేరంగా పరిగణిస్తాం. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇక 'ఫౌజీ' విషయానికొస్తే.. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోంది.



# రౌడీ జనార్ధన్ ప్లాన్ ఏంటి..?

విజయ్ దేవరకొండ కింగ్ మీద చాలా హోప్స్ పెట్టుకున్నాడు. జెర్సీ తర్వాత గౌతం తిన్ననూరి నుంచి వస్తున్న సినిమా కాబట్టి ఈ మూవీపై భారీ హైప్ ఉంది. ఐతే ఈ సినిమా విషయంలో ఆడియన్స్ అంచనాలు తారుమారయ్యాయి. విజయ్ వరకు ఓకే కానీ సినిమాను గౌతం ఫుల్ సాటిస్ఫైడ్ గా తీయడంలో విఫలమయ్యాడు. ఐతే కింగ్ డమ్ తో కమర్షియల్ హిట్ కొట్టాలని చూసిన విజయ్ కి నిరాశ తప్పలేదు. సినిమా విషయంలో ఎక్కడ తప్పు జరిగింది అన్న విశ్లేషణలు చేస్తున్నారు. కింగ్ డమ్ కి సీక్వెల్ కూడా ఉందని హింట్ ఇచ్చారు. మరి రిజల్ట్ చూశాక సీక్వెల్ ని తీస్తారా లేదా అన్నది చూడాలి.

ఇక ఇదిలాఉంటే విజయ్ దేవరకొండ నెక్స్ట్ రౌడీ జనార్ధన్ అనే సినిమా చేస్తున్నాడు. రవికిరణ్ కోలా డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో మహానటి కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుందని తెలుస్తుంది. దిల్ రాజు నిర్మిస్తున్న రౌడీ జనార్ధన్ సినిమా ఇప్పటికే సెట్స్ మీద ఉంది. ఈ సినిమా రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో లవ్ కం యాక్షన్ ఎంటర్టైనర్ గా వస్తుంది. విజయ్ దేవరకొండ కెరీర్ లో ఫస్ట్ టైం రాయలసీమ నేపథ్యంలో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో చేస్తున్న కారణంగానే ఆమధ్య కింగ్ డం ఈవెంట్ తిరిపతిలో జరిగితే చితూరు యాసలో మాట్లాడాడు విజయ్.

ఐతే కింగ్ డ మొదటి షోతో పాజిటివ్ టాక్ తో మొదలైనా చిన్నగా యావరేజ్ టాక్ తెచ్చుకుని ఫైనల్ గా ఫెయిల్యూర్ అటెంప్ట్ అయ్యింది. ఈ సినిమా ఇంకా బ్రేక్ ఈవెన్ కాలేదని టాక్. ఐతే ఈ టైంలో రౌడీ జనార్ధన్ మీదే తన హోప్స్ పెట్టుకున్నాడు విజయ్ దేవరకొండ. ఆల్రెడీ వరుస ఫ్లాపులతో దిల్ రాజు కూడా విజయ్ సినిమా మీదే గురి పెట్టుకుని ఉన్నాడు.విజయ్ దేవరకొండ రౌడీ జనార్ధన్ ఇటు నిర్మాతకు, అటు హీరోకి ఒక మంచి హిట్ ఇవ్వాలి. ఐతే రౌడీ జనార్ధన్ అప్డేట్స్ విషయంలో మేకర్స్ ఆచి తూచి అడుగులేస్తున్నారు. సినిమా రిలీజ్ ఎప్పుడన్న క్లారిటీ లేదు. చెప్పడానికి అయితే 2026 సమ్మర్ కి తెచ్చే ప్లాన్ ఉందట. రౌడీ జనార్ధన్ విజయ్ కి పర్ఫెక్ట్ టైటిల్. విజయ్ ని మీడియాలో అంతా కూడా రౌడీ బోయ్ అనేస్తారు. అంతేకాదు విజయ్ దేవరకొండ కూడా తన ఫ్యాన్స్ ని రౌడీస్ అని పిలుస్తాడు. విజయ్ దేవరకొండ క్లాత్ బ్రాండ్ నేం కూడా రౌడీనే. సో ఇన్ని కలిసి వచ్చేలా టైటిల్ ఉంది కాబట్టి సినిమాకు ఇది కలిసి వచ్చే అంశమే అని చెప్పొచ్చు.విజయ్ దేవర కీర్తి సురేష్ చేసిన మహానటి సినిమాలో నటించాడు.